ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
మంగళవారం 23, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



రాత్రి పగలు లేకుండా విచ్చలవిడి వ్యభిచార కేంద్రం కార్యకలాపాలు
అర్ధరాత్రి 12 దాటితే ఇక్కడ జాతరే
ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి భారీగా యువతల రాక
వాట్సాప్ లో యువతుల ఫోటోలు విటులకు పంపి బేరసారాలు
పోలీసులకు అక్షరాల లక్ష పైనే మామూళ్లట.?
వ్యభిచార కేంద్రాలకు పర్మిషన్లు ఉన్నాయంటూ వింత పోకడ
కొన్నేళ్లుగా వ్యవహారం సాగుతున్నా పట్టించుకోని ఖాకీలు
అసాంఘిక కార్యకాలాలకు అడ్డాగా

# కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో..
# రింబోల.. రింబోల.. రింబోలా..!

2వ పేజీలో...



ఇదే అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రదేశం



## మందు, విందుతో విటులకు సకల సౌకర్యాలు

ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో గత కొంతకాలంగా చీకటి దందా సాగుతోంది.. ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి భారీగా యువతులను ఇక్కడికి తీసుకు వచ్చి రాత్రి, పగలు విచ్చలవిడి వ్యభిచారం సాగిస్తున్నారు. పైకి మాత్రం కిరాణా షాప్ అంటూ.. లోపల మాత్రం మందు, విందు, పొందు ఏర్పాట్లతో హైటెక్ వ్యభిచారం సాగిస్తున్నారు నిర్వాహకులు. గతంలో వెంకటాపాలెం కేంద్రంగా సాగిన దందా.. తాజాగా రాజ్య తండా వేదికగా ఖమ్మం వైరా రహదారి సమీపంలో భారీ అట్ట హాసం గా ఏర్పరచుకున్న వారి గృహంలో ఏ జంకు బొంకు లేకుండా సాగుతోంది. !!

శ్యామ్ నల్లి, ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త, :

## ప్రజల జీవన ప్రమాణాల పెంపే..
# ప్రభుత్వ లక్ష్యం

ముదిగొండ మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం
ప్రతి గ్రామానికి మౌలిక వసతుల కల్పన ప్రజా ప్రభుత్వ ధ్యేయం
ఎన్నికల హామీలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ఇందిరమ్మ ప్రభుత్వం
పేదల కోసం 11 లక్షల కొత్త రేషన్ కార్డులు - 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

**ముదిగొండ, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):** ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ అసలైన లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం ఆయన ముదిగొండ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. యడవల్లి, లక్ష్మీపురం, మాదాపురం, ముదిగొండ గ్రామాల్లో పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనం, ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణాలకు భట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం



2లో..



## జాతీయ రహదారుల అభివృద్ధికి..
# తక్షణ చర్యలు అవసరం

మంత్రి తుమ్మల
జాతీయ రహదారికి అనుసంధానంగా సర్వీస్ రోడ్లు నిర్మించాలి
సీఎం రేవంత్ కు మంత్రి తుమ్మల లేఖ
ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్డు అవసరం
ఖమ్మం రింగ్ రోడ్ అనుసంధానానికి 7 కిలోమీటర్ల రహదారి వినతి
జగ్గయ్యపేట-కొత్తగూడెం నేషనల్ హైవే మంజూరుకు విజ్ఞప్తి
రహదారి అభివృద్ధితో పరిశ్రమలు, పర్యాటక రంగాలకు ఊతం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ప్రభాతవార్త :** జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి, అనుసంధాన రహదారుల నిర్మాణం అత్యవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. సోమవారం సచివాలయంలో కలెక్టర్లు, నేషనల్ హైవే అధికారులతో సీఎం నిర్వహించిన సమీక్ష సందర్భంగా మంత్రి తుమ్మల ముఖ్యమైన ప్రతిపాదనలతో లేఖను సీఎం రేవంత్ కు, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్

2లో..

## బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

16లో..

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం (ప్రభాతవార్త సెప్టెంబర్ 22):** జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను అంగరంగ

## కూరవేయలేదని మహిళపై కత్తితో దాడి



2వ పేజీలో...

## కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో. రింబోల.. రింబోల.. రింబోలా..!

(మొదటి పేజీ తరువాయి..)

**మందు విందుతో విటులకు సకల సౌకర్యాలు.**

కిరాణా షాప్ మాటను సాగుతున్న ఈ వ్యభిచార కేంద్రంలో విటులను ఆకర్షించేందుకు సకల ఏర్పాట్లు చేపట్టారు. మందు..విందు ఏర్పాటు చేసి.. పొందు చేస్తుండడం ఇక్కడ ఆకట్టుకుంటున్న విషయం. మద్యం లో ఖరీదైన బ్రాండ్లు, బ్రాండెడ్ బీర్లు ఇక్కడ ఏ టైం లో నైనా విటులకు అందుబాటులో ఉంటాయి. విటుల కోసం ప్రత్యేకంగా వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయడం కొసం మెరుపు.

**వాట్సాప్ లో యువతుల ఫోటోల షేర్‌లు**

వ్యభిచార కార్య కల పాల్లోనూ హైటెక్ పద్ధతులు అవలంబిస్తున్నారు ఇక్కడ నిర్వాహకులు వారి వాట్సాప్ నెంబర్ 789997249 నుంచి ప్రతిరోజు తమ లిస్టులో ఉన్న కస్టమర్లకు తాము తీసుకువచ్చిన యువతుల ఫోటోలను పంపిస్తుంటారు. ఈరోజు ఫ్రెష్ సరుకు వచ్చిందంటూ కోడ్ భాషలో విటులకు మెసేజ్ లు పంపించి బేర సారాలు సాగిస్తుంటారు. ప్రతిరోజు ఇక్కడకు 100 నుంచి 150 మంది వచ్చి వెళుతున్నట్లు తెలుస్తోంది. విటుల కోసం ప్రత్యేక రూములు ఏర్పాటు చేసి హైటెక్ సౌకర్యాలు కల్పించడంలో ఈ నిర్వాహకులు ఆరి తేరినట్లు తెలుస్తోంది.

**రాత్రి అయితే జాతరే.!**

సొంత ఊరు.. సొంత ఇల్లు.. సొంత జాగా.. పేరుతో ఇక్కడ వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తులు తమ వద్దకు వచ్చే వారికి అభయ హస్తం ఇస్తున్నారు. ఖమ్మం వైరా హైవేకు, సమీపంగా.. కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో ఉన్న ఈ వ్యభిచార కేంద్ర పరిసర ప్రాంతాలు రాత్రి అయితే చాలు జాతర తలపిస్తుంది. రాత్రి సమయం దాటిన తర్వాత మద్యం షాపులు, బార్లు మూసివేయడంతో ఇక్కడ ఏ సమయంలోనైనా మద్యం దొరుకుతుందని, మద్యంతో పాటు అమ్మాయిలు అందుబాటులో ఉంటారని ఫుల్లుగా ప్రచారం చేసుకున్నారు నిర్వాహకులు. ఇక ఆ ప్రాంతంలో రోజు రాత్రులు కార్లు, ద్విచక్ర వాహనాలతో రాజ్య తండా వెళ్లే రోడ్డు మార్గం అక్కడికి వచ్చే వ్యక్తులతో బిజీగా మారిపోతుంది. ఇంత జరుగుతున్నా పోలీసులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ఆశ్చర్యకరమే.!!

**పోలీసులకు అక్షరాల లక్ష పైనే మామూళ్లట..?**

అద్దు అదుపు లేకుండా.. నిర్భయంగా 24/7 రాత్రింబగళ్లు వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు పోలీసులకు అక్షరాల లక్ష పైనే చెల్లిస్తుంటామని చెబుతుండడం విశేషం. ఎన్నో ఏళ్లుగా ఈ దందా ఇక్కడ సాగుతుందని, తమను ఎవరు ఏమీ అనరని, అందుకు తాము అందరికీ అన్నీ చక్కబెడుతుంటామని నిర్వాహకులు చెప్పుకొస్తున్నారు. ఇంత బహాటంగా జరుగుతుంటే పోలీసులు పట్టించుకోరా ? అని కొందరు నిర్వాహకులను ప్రశ్నించగా తమ సొంత ఊరు, సొంత ఇల్లు, సొంత జాగాలో నిర్వహించుకుంటున్నామని, ఎవరైనా తమ వద్దకు తనిఖీలకు వస్తే ముందే తమకు ఉప్పందిస్తుంటారని, తమను ఎవరు ఏమి చేయలేరని నిర్వాహకులు చెప్పడం కొసమెరుపు.

**పోలీసులు దృష్టి సారిస్తారా..?**

గత కొన్ని ఏళ్ల గా రాజ్య తండ వేదికగా సాగుతున్న వ్యభిచార కేంద్రానికి స్థానికపోలీసులు సహాయ సహకారాలు అందిస్తున్నారా..? బాహాటంగా సాగుతున్న వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక పలువురు అనేక అనుమానాలు వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ బాస్ దృష్టి సారిస్తే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## కూరవేయలేదని మహిళపై కత్తితో దాడి

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

తనకు కూర వేయలేదని ఆగ్రహం తో ఊగిపోయిన ఓ వ్యక్తి,తనతో పాటు కార్మికురాలిగా పనిచేసే మహిళపై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసిన ఘటన సోమవారం ఖమ్మంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం సిటీలోని కైకొండాయి గూడెం కు చెందిన బానోతు రుక్మిణి,రఘునాథ పాలెం మండలం కోటపాడుకు చెందిన రవి ఇరువురు ఖమ్మంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో ధర్వజ,కిటికీల తయారీ సామిల్ లో పని చేస్తుంటారు.సోమవారం మధ్యాహ్నం ఇరువురు భోజనం చేసే క్రమంలో రుక్మిణి ని,రవి కూర వేయమని అడగ్గా...ఆమె తనకు సరిపడా మాత్రమే ఉందని ఎక్కువ లేదని చెప్పడంతో,ఆగ్రహంతో ఊగిపోయిన తోటి కార్మికుడు రవి మహిళ వెనుక నుంచి వచ్చి మెడ భాగంలో విచక్షణ రహితంగా దాడి చేసి పారిపోయాడు.గమనించిన స్థానికులు దాడిలో గాయపడిన మహిళను ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.దాడి చేసిన ఘటన దృశ్యాలు సిసి కెమెరాలో రికార్డ్ అయ్యాయి.ఘటనపై మహిళ భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల జీవన ప్రమాణాల పెంపే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : డిప్యూటీ సీఎం

(మొదటి పేజీ తరువాయి..)

కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.ఎన్నికల హామీలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని భట్టి స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, పేదలకు రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతులకు రుణమాఫీతో పాటు 9 వేల కోట్ల రైతు భరోసా జమ, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వంటి పథకాలు అందుబాటులోకి తెచ్చామని గుర్తుచేశారు.రేషన్ కార్డుల విషయం లో గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అర్హులు వంచితులయ్యారని, తమ ప్రభుత్వం ఇప్పటికే 11 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేదల కలను సాకారం చేస్తోందని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు లభిస్తాయని హామీ ఇచ్చారు.పిల్లల భవిష్యత్తుపై దృష్టి సారించిన ప్రజా ప్రభుత్వం గురుకులాల్లో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్స్ చార్జీలను 200 శాతం పెంచిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మించబోతున్నామని వెల్లడిం చారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ !! బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకటరెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు వెంటనే పరిష్కరించాలి : కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 22:



ఖమ్మం నగరపాలక సంస్థలో ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పౌరుల నుంచి వచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ గారు, వాటిని సంబంధిత విభాగాల అధికారులకు పంపించారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వెంటనే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అంశాలపై వేగంగా చర్యలు తీసుకోవాలి. శానిటేషన్ సమస్యల పరిష్కారం తర్వాత ఫోటోలు తీసి నేరుగా నాకు పంపాలి. సమస్యల పరిష్కారంలో ఏ విధమైన నిర్లక్ష్యం సహించబడదు అని అధికారులు, సిబ్బందికి సూచించారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా పౌరులకు నేరుగా సేవలు అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రతి విభాగానికి ఆదేశాలు జారీ చేశారు.అలాగే నగరంలోని డివిజనల్ కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కొనసాగుతోందని, వీటి ద్వారా ప్రజలు స్థానిక స్థాయిలోనే తమ సమస్యలకు పరిష్కారం పొందే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు.మొత్తానికి, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి అర్జీ సమర్థవంతంగా పరిష్కారమయ్యేలా చూడడం మున్సిపల్ కమిషనర్ స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడం ఖమ్మం పౌరులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో ఒక ముందడుగుగా నిలిచింది.

## సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

**కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్**




లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 22:

లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఈ రోజు లక్ష్మీ దేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 100 ద్విచక్ర వాహనాలను,08 ఆటోలను సీజ్ చేయడం జరిగింది.సుమారుగా 20,000/ రూపాయల విలువగల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అక్రమంగా బెల్ట్ షాపులను నడుపుతున్న 05 గురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది.అదే విధంగా ఈ తనిఖీలలో అక్రమంగా నిల్వ ఉంచిన 128 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని కనకరాజు అను వ్యక్తిపై కేసు నమోదు చేశారు.2000/ రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసి కేసులు నమోదు చేయడమైనది.అనంతరం అక్కడ ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక మరియు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని తెలిపారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు ఎస్సైలు రమణా రెడ్డి,భాదవత్ రవి,సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల అభివృద్ధికి తక్షణ చర్యలు అవసరం

హైవేకు రెండు వైపులా సర్వీస్ రోడ్లు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ పూర్తి కావడానికి ఖమ్మం-కొరివి రోడ్ నుండి నూతన కలెక్టరేట్ వరకు 7 కిలోమీటర్ల అనుసంధాన రహదారి మంజూరు అవసరమని సూచించారు.జగ్గయ్యపేట-కొత్తగూడెం వయా బోనకల్, వైరా, తల్లాడ నేషనల్ హైవే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేయాలని కోరారు. ఇదే సమయంలో సారపాక-కాళేశ్వరం వయా అశ్వాపురం, ఏటూరునాగారం జాతీయ రహదారి, బూర్గంపాడు- జంగారెడ్డిగూడెం వయా ములకలపల్లి, దమ్ముపేట కొత్త నేషనల్ హైవే మంజూరుకు చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.ఈ రహదారులు అభివృద్ధి చెందితే భద్రాచలం, పాల్వంచ, మణుగూరు వంటి పారిశ్రామిక పట్టణాలు వేగంగా పురోగమిస్తాయని, భద్రాద్రి రామాలయం సహా అనేక పుణ్యక్షేత్రాలు సులభంగా అనుసంధానమవుతాయని తుమ్మల పేర్కొన్నారు. పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటక రంగాల అభివృద్ధికి రహదారుల విస్తరణ కీలకమని, ప్రాంతీయ ప్రజలు నిజమైన లాభం పొందాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు ప్రాధాన్యతనిస్తూ కేంద్రానికి పంపాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగడారపు మృతి



*కామేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం పింజర మడుగు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ డిసిసిబి డైరెక్టర్ పగడారపు సత్యనారాయణ (85) సోమ వారం మృతి చెందారు.గత కొంతకాలం గా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి భార్య, ఇరువురు కుమారులు, ఇరువురు కుమార్తెలు కలరు.సత్యనారాయణ మృతదేహంపై తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి,సొసైటీ ఉపాధ్య క్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్,తోటకూరి శివయ్య పూలమా లలు వేసి నివాళులర్పించారు.పగడార పు సత్యనారాయణ మృతి తీరని లోటనివారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.సత్యనారాయణ ఆశయ సాధనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో పాత లింగాల మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు, సిపిఎం సీనియర్ నాయకులు వింజం నాగభూష ణం పాల్గొని సత్యనారాయణ మృతదేహా నికి నివాళులర్పించడం జరిగింది.

## మోటార్ సైకిల్ నీ ఢీకొన్న ట్రాక్టర్ ఇరువురికి గాయాలు

*చంద్రుగొండ ప్రభాతవార్త*





మండలంలో సోమవారం ట్రాక్టరు ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి చంద్రుగొండ మండలం గానుపాడు గ్రామానికి చెందిన మొగలిపు నాగరాజు తాటుకూరి ఎల్లయ్య ఇరువురు వృత్తి ఎలక్ట్రిషన్ వృత్తిరీత్యా సుజాతనగర్ వెళ్లి ఇంటికి అనగా గానుగుపాడు వస్తున్న క్రమంలో అన్నారం తండా తర్వాత మూల మలుపు వద్ద అన్నారం తండా గ్రామానికి చెందిన ట్రాక్టర్ అన్నారం తండా వెళ్తుండగా మూలమలుపు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొనడంతో నాగరాజు తల కి బలమైన గాయంకాగా వెనక కూర్చున్న తాటికూరి ఎల్లయ్యకు ముఖంపై గాయాలు కావడంతో ఇరువురిని 108 ద్వారా చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

## వరద ప్రవాహంలో కోట్టుకపోయిన ట్రాక్టర్

*ఆళ్లపల్లి 22 సెప్టెంబర్ ప్రభాతవార్త:*

రాయపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఊకే చిన పాపయ్య నిత్యం యధావిధి లాగానే సోమవారం తన చేను పనులకు తనకున్న ట్రాక్టర్ తో ఉదయం కూలీలనుతీసుకొని పనులు ముగించుకొని తిరిగి వస్తున్న సమయంలో అప్పుడే ఉరుములు మెరుపులతో కూడిన వర్షంలో జిన్నలగూడెం వాగు దగ్గరకు రాగానే కొద్దిగా వాగు ప్రవహించడంతో ట్రాక్టర్ సహాయంతో కాకుండా కూలీలను వాగుఅవతలకు దాటించడంతో ఎవరికి ప్రాణహాని జరగలేదని ఇంతలోనే వాగు ఉగ్రరూపం దాల్చడంతో అవతల ఒడ్డున ఉన్న ట్రాక్టర్ కొట్టుకుపోయిందని రైతన్న ఆవేదన చెందారు. రాయపాడు గ్రామపంచాయతీ గ్రామాల రైతులు 200 ఎకరాలు భూమిని సాగు చేయాలంటే జిన్నెలగూడెం వాగు దాటితే తప్ప వ్యవసాయం చేయడం కుదరదని రైతులు వాపోతున్నారు వర్షాకాలంలో వర్షం లేని సమయంలో పనులకు పై తిరిగి వస్తున్న సమయంలో వర్షం పడితే వాగులు దాటే పరిస్థితి లేదని రైతులు వాగులు ఉగ్రరూపం దాల్చితే అవతలే ఉండవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని రెక్కఆడితే గాని డొక్కాడని రైతన్నలు వ్యవసాయ పనులు చేయకపోతే పూట గడవని పరిస్థితిలో ఇలాంటి వాగులు వంకలు దాటుకొని ప్రాణాలు సైతం కూడా లెక్క చేయకుండా పొద్దుపోతే ఇంటికి చేరుతామో లేదో నని భయంతో తప్పని పరిస్థితులలో ఈ వ్యవసాయం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా రైతన్నలను పట్టించుకోవాలని ఒకపక్క రైతన్న దేశానికి వెన్నుముకని పత్రికలలో టీవీలలో ప్రసారాలకే తప్ప రైతన్నలకు చేసిందేమీ లేదని ఆవేదన చెందుతున్నారు.ఇకనైనా ప్రభుత్వాలకు పాలకులు పట్టించుకోని కనీసం వాగులు వంకలపై రైతులుకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని మీకు చేతులెత్తి మొక్కుతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## జర్నలిస్టు బాబురావు ను సన్మానించిన ప్రముఖులు.

*.కొణిజర్ల సెప్టెంబర్ 22 ప్రభాత వార్త:*



సీనియర్ జర్నలిస్ట్,ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ ఎంపీ బాబురావు సోమవారం రాత్రి పట్టణంలోని రైల్వే కాలనీలో ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో డాక్టరేట్ పట్టాతోపాటు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ అవార్డు రావడంతో వారిని కాలనీవాసులు ప్రముఖులు బతుకమ్మ పర్వదినం సందర్భంగా దుస్సా ల్వాతో సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తమను గౌరవించి ఎంతో ప్రేమతో ఆప్యాయత అనురాగాలతో సన్మానించినటువంటి రైల్వే కాలనీలోని ప్రముఖ కమిటీ సభ్యులకు మహిళలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సన్మానంతో నా బాధ్యత మరింత పెరిగిందని రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు కాలనీలోని అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తానని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే కాలనీ కమిటీ సభ్యులు మహిళా మణులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రులు

*తల్లాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తల్లాడలో దసరా నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో సోమవారం అమ్మవారు శ్రీబాల త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి రోజు జరిగే పూజా కార్యక్రమాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సు లు అందుకోవడంతో పాటు తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ చైర్మన్ లగడపాటి నెహ్రూ కోరారు.

## మోటార్లలో కాపర్ వైరు చోరీ

*ఆశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్22*



త ´ ు వ ు ్మ ల చ ౦ ౦´ ు వ ు ఆయకట్టు,మొండికుంట గ్రామ పరిధిలోని అలుగు వాగు పరీవాహక ప్రాంతంలో వున్న అయిదు మోటార్ల నుండి ఆదివారం రాత్రి దొంగలు కాపర్ వైరును చోరీ చేశారు.సోమవారం ఉదయం రైతులు పొలాలవద్దకు మోటార్లు ఆన్ చేద్దామని వెళ్లగా చోరీ విషయం గమనించి లబోదిబోమన్నారు.ప్రతి సంవత్సరం ఇలాగే జరుగుతుందని,వీటిని అరికట్టాలని అధికారులను కోరారు.రైతులు తెడ్డు ఆంజనేయులు,సురకంటి లింగారెడ్డి,గుత్తికొండ పాములు, చెంచల సంతోష్,తుక్కాని మల్లారెడ్డి అశ్వాపురం పోలీసులకు పిర్యాదు చేశారు.

## గౌడ సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా ముత్యం



*కామేపల్లి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:*

తాళ్లగూడెం గ్రామా నికి చెందిన ముత్యం రామకృష్ణ గౌడ్ ఖమ్మం జిల్లా గౌడ సంఘం సహాయ కార్యదర్శిగా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడు గా తెల్ద రుపల్లి కి చెందిన బోడపట్ల సుదర్శన్, కార్యదర్శిగా గొల్లపాడు కి చెందిన కొండ కరుణాకర్,సహాయ కార్యదర్శిగా ముత్యం రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.రాష్ట్ర కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది.జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్ని కైన ముత్యం రామకృష్ణ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి,కల్లుగీ త కార్మికులు, గౌడ కులస్తుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుంద న్నారు. అందరి సహకారం, కృషి వల్లనే లక్ష్ యం సిద్ధిస్తుంది అన్నారు.కాగా జిల్లా సహాయ కార్యదర్శిగా ముత్యం రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల గౌడ కులస్తులు, కల్లుగీత కార్మికులు, గ్రామస్తులు, మండల వాసులు,రాజకీ య పార్టీల శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో కామేపల్లి మండలానికి చెందిన నాయకులు మట్ట ఉప్పలయ్య, బంధం శ్రీను, కేశ గాని లఘుపతి తదితరులు పాల్గొన్నారు.




## తప్పిపోయిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన వైరా పోలీసులు.

*..!వైరా రూరల్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త.*



.వైరా మండల పరిధిలో సోమవారం గ్రామానికి చెందిన బాదం హరికృష్ణ రెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేక రోడ్లు వెంబడి తిరిగేవాడు,గత సంవత్స ర క్రితం వైరా పట్టణం నుండి తప్పిపోయినాడు. కుటుంబ సభ్యులకు కూడా హరికృష్ణా రెడ్డి గురించి అనేక ప్రాంతాలు తిరిగిన ఫలితం లేదు.ఈ క్రమంలో మంగళవారం ఖమ్మం అన్నం పౌండేషన్ నిర్వాహకులు అన్నేం శ్రీనివాసరావు ఓ పని విషయంలో విజయవాడ ఇబ్రహీంపట్నం వెళ్లిన అన్నేం శ్రీనివాసరావు బస్టాండ్ లో గడ్డం పెంచుకొని కుళ్ళిన పదార్థాలు తింటున్న వ్యక్తి చుసి అతని వద్దకు వెళ్లిన శ్రీనివాసరావు నీ పేరు ఏమిటి నీ ఊరు ఏమిటి అని అడగగా నా పేరు హరికృష్ణ మా ఊరు వైరా మండలం సోమవారం అని చెప్పాడు విషయం తెలుసుకున్న అన్నేం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నేం శ్రీనివాసరావు వైరా పోలీసులకు సమాచారం అందించడంతో పుష్పాల రామారావు హరికృష్ణ వివరాలను స్వీకరించి వైరా పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది.వైరా సీఐ సాగర్ ఎస్సై రామారావు సమక్షంలో అన్నం శ్రీనివాసరావు హరికృష్ణ రెడ్డిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.హరికృష్ణ రెడ్డి చాలా రోజులు కనిపించకుండా పోయి ఈరోజు కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించడం పట్ల వారు అన్నం శ్రీనివాసరావు వైరా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు..

## ఏఓ క్షేత్ర పరిశీలన

*తల్లాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్నారుగూడెం, బిల్లుపాడు గ్రామాల్లో వెద జల్లిన వరి పొలాల్లో దొంగ వరి అనే కలుపు వలన రైతులు నష్టపోయారని రైతులు ఆరోపించిన నేపధ్యంలో సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి. తాజుద్దీన్ క్షేత్ర పరిశీలన చేశారు. నేరుగా వెదజల్లిన పొలంలోకి వెళ్ళి గమనించగా వెదజల్లిన పొలాల్లో కొన్ని గ్రామాల్లో సమస్య ఉందని, కొన్ని గ్రామాల్లో లేదని వీటిని శాస్త్రవేత్తలకు పంపటం జరిగిందన్నారు. పంట వేసిన మొదటి 45 రోజుల వరకు కలుపు లేకుండా జాగ్రత్త చేసుకున్నట్లయితే పంట దిగుబడి గణనీయం పెరుగుతుందని కలుపు నివారణ కోసం ఎకరాకు పెండిమిథలిన్ 30 శాతం ఈసి 1.2 లీటర్ కలుపు మందును 200 లీటర్ నీళ్ళలో కలిసి విత్తిన 48 గంటల్లోపు తేమ ఉన్నప్పుడు పిచికారి చేయాలని సూచించారు.

## గర్భిణీలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

*తల్లాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*



గర్భిణీలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఏసిడిపిఓ నవ్యజ్యోతి కోరారు. పోషణ మాసోత్స వాల్లో భాగంగా సోమవారం తల్లాడ-4 సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్వైజర్ సత్యవతితో కలిసి ఏసిడిపిఓ మాట్లాడుతూ గర్భిణీలు ఆకు కూరలు అధికంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం కుమారి, అంగన్వాడీ టీచర్ రోహిణి, ఆయా సత్యవతి, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలం లోని మహాదేవ పురం నందు గల రైతు వేదిక నందు ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారం ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీడీపీఓ జ్యోతి మాట్లాడుతూ పౌష్టికాహారం ఆవశ్యకత గురించి వివరించారు. పర్ణశాల మెడికల్ ఆఫీసర్ రేణుక రెడ్డి మాట్లాడుతూ.. గర్భిణీ లు తీసుకోవలసిన జాగ్రత్తలు, నవజాత శిశువులు, చిన్న పిల్లలలో వచ్చే ఇబ్బందులు గురించి అవగాహన కల్పించారు. సంస్థ డైరెక్టర్ విజయ కుమార్ మాట్లాడుతూ.. దుమ్ముగూడెం మండలంలో 44 గ్రామాలలో సంస్థ హెల్త్, న్యూట్రిషన్ పై పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.సి డి ఎస్ సూపర్వైజర్లు




సుశీల, రాజేశ్వరి, షహనా, అంగనవాడి కార్యకర్తలు, ఎ. ఎన్. ఎమ్ లు, ఆశలు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఛలో భద్రాచలం ఆదివాశీల ధర్మ యుద్ధం పోస్టర్ ఆవిష్కరణ

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:

ఈనెల 28న భద్రాచలంలో జరగనున్న ఆదివాసీల ధర్మ యుద్ధం పోస్టర్ ను సోమవారం బూర్గం పహాడ్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కు లను సాధించుకునేందుకు శాంతి యుతంగా ధర్మ పోరాటం లో భాగంగా 28వ తేదీన ఆదివాసీలందరూ ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం భద్రాచలం ఏజెన్సీ ప్రాంతమని ప్రాంతంలో మన హక్కులను మనమే కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘంమండలం అధ్యక్షులు తాటి



సత్యనారాయణ, కన్వీనర్ గనిబోయిన చిపిరయ్య, మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, సున్నం భీమరాజు, బొర్రా భద్రయ్య, పొడియం నరేంద్ర, కురసం వెంకన్న, గోవింద్, మెండి బాస్కర్, దనసరి శ్రీను, సంపకం నాగేరావు, ముర్రం. రాంబాబు, పాయం. రాజు, కణితి. దేవ, శ్రీను పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధ బహిరంగ సభ పోస్టర్లు ఆవిష్కరణ

చర్ల ప్రభాతవార్త :

చర్ల మండల కేంద్రంలో సోయం రాజారావు ఇంటి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చర్ల జేఏసీ ముఖ్య నాయకులు ఈనెల 28న భద్రాచలంలో జరిగే ధర్మ యుద్ధ బహిరంగ సభ పోస్టర్లను జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఏజెన్సీ ప్రాంతాలలో మూడు దశాబ్దాలుగా ఆదివాసీలకు ఉద్యోగ ఉపాధి రాజకీయ రిజర్వేషన్లలో తీవ్రమైన నష్టం జరుగుతుందని జేఏసీ ఆందోళన వ్యక్తపరిచారు. చర్ల మండలంలో 26 పంచాయతీల నుండి ఆదివాసీలు ఇంటికొకరు బహిరంగ సభకు హాజరుకావాలని ఆదివాసి అస్తిత్వం కోసం తాడో పేడో తేల్చుకోవాలని, ముఖ్యంగా ఆదివాసి నిరుద్యోగ యువత ఈ కార్యక్రమాన్ని స్వయంగా భుజాన వేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు పాయం సత్యనారాయణ, పున్నం రామకృష్ణ.. వాసం ముసలయ్య తాటి రామకృష్ణ . ఇర్పా ప్రకాష్. . శ్యామల రామారావు. పూణేం వరప్రసాద్.. గొంది లీల ప్రసాద్. బీరబోయిన శేఖర్. ఇర్పరాజు. తుర్రం రాజు. కోరం సూరిబాబు. కంగాల అభిరామ్.. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా లక్ష్మీ నగరం గ్రామంలోని దాసాంజనేయ దేవాలయంలో డింగి గోవిందమ్మ ఇంటి వద్ద శ్రీ దేవి శరన్నవరాత్రులు మహోత్సవంలో భాగంగా సోమవారం మొదటి రోజు బాలా త్రిపుర దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. వేపాకు మామిడాకు తోరణాలతో దవ్వు వాయిద్యాలతో అమ్మవారికి కుంకుమ పూజలతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు .అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు పంపిణీ గావించారు. ఈ కార్యక్రమంలో



గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పిహెచ్సిలో నేత్ర వైద్య పరీక్ష శిబిరం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుమ్ముగూడెం నందు స్వస్థనారి శశక్తు పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా కంటి వైద్య నిపుణుడు డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళలకు నేత్ర పరీక్షలను చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రత ఎక్కువ ఉన్న వారిని శస్త్ర చికిత్స కోసం ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో




పిహెచ్సి వైద్యాధికారి డా. రుక్మాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసుల సమస్యలు పరిష్కరించాలి

- ములకపాడు నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ప్రదర్శన, ధర్నా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం( టీఏజీఎస్ ) ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ఆదివాసి సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలు అరికట్టాలని ములకపాడు నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ఆదివాసి రైతులు భూభారతి, వారసత్వ పట్టాలు కోసం దరఖాస్తులు పెట్టి నెలలు గడుస్తున్నా భూమి సమస్య పరిష్కారం కావట్లేదని దరఖాస్తు పెట్టిన రైతులు చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, తక్షణమే భూమి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆదివాసులకు ఏ అన్యాయం జరగకుండా సమస్యలు పరిష్కరించాలని జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు వేలాది మంది ఉన్నతమైన చదువులు చదువుకొని ఖాళీగా ఉన్నారని, వారికి ఉద్యోగ ఉపాధిఅవకాశాలు కల్పించాలని అన్నారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ మీరు ఇచ్చిన అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని ఏదైతే మా రెవిన్యూ శాఖలో అవినీతి ఆరోపణలు వచ్చాయో మీ దృష్టికి వస్తే నాకు చెబితే వెంటనే వాళ్ళని సస్పెండ్ చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఏ జీఎస్ జిల్లా అధ్యక్షులు గౌరి నాగేశ్వరరావు. మండల ప్రధాన కార్యదర్శి కంగాల రాంబాబు. మండల నాయకులు తోడెం తిరుపతిరావు. సరియం. కోటేశ్వరరావు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య ఐద్వా జిల్లా నాయకురాలు కొరస చిలకమ్మ. మీడియం జయ సిఐటియు మండల నాయకులు కొమరం. చంటి. కల్లూరి శీను పాయం హరిబాబు బొల్లి సత్యనారాయణ ఎలమంచి శీను బాబు కారం బాయమ్మ. తదితరులు పాల్గొన్నారు.




## దసరాకు ఊరు వెళ్తే సమాచారం ఇవ్వండి

- భద్రాచలం సిఐ నాగరాజు

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



దసరా పండుగకు ఊరికి వెళ్తున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాచలం పట్టణ సీఐ ఎం. నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా సెలవులు పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండటంతో, ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సెలవుల్లో బయటకు వెళ్ళినప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోవడం మంచిదని, తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప, పక్కింటి వారికి, తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దని, మీ వాహనాలు ఇంటి ఆవరణలోనే పార్క్ చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదని, సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టవద్దని, మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని పలు సూచనలు చేశారు.

## ఆదర్శ రైతు పోటు రంగారావుకు ఘన సన్మానం

సారపాక ప్రభాతవార్త :



ఇటీవల యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమ రైతు విభాగంలో ఎన్నుకొని సన్మానించిన పోటు రంగారావు ను ఐటీసీ టిఎన్ టు యు సి , మిత్రపక్షాలు మరియు రైతుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని పోటు రంగారావు ను సన్మానించారు. భద్రాచలం నందు గల కాకతీయ ఫంక్షన్ హాల్ ( కమ్మ సంఘం బిల్డింగ్ ) నందు ఐటీసీ టి ఎన్టీ యు సి అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో కమ్మ సంఘం కమిటీ సభ్యులు హోమ్ నీడ్స్ రామారావు, వీరయ్య , చల్లగుల్ల నాగేశ్వరరావు పాల్గొని రంగారావుని సన్మానించారు . ఈ సందర్భంగా వక్తలు రంగారావు అటు కార్మిక నాయకుడిగా రాష్ట్ర ప్రభుత్వం చే శ్రమశక్తి అవార్డుని పొందడంతో పాటు వ్యవసాయ రంగంపై ఉన్న మక్కువతో తన వయసును పట్టించుకోకుండా వందల ఎకరాలలో జామ్ ఆయిల్ ను సాగు చేస్తున్నారు అని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు , ఐ టి సి పరిశ్రమ డిప్యూటీ జనరల్ మేనేజర్ చంగల్ రావు, టి ఎన్ టీ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమాచినేని రత్నాకర్, గల్లా నాగభూషయ్య, మహబూబాబాద్ తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకులు కొండపల్లి రామచంద్రరావు, పినపాక తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టం నారాయణ దొర, బూర్గంపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్ రావు, భద్రాచలం సిపిఎం నాయకులు నర్సారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కదారి వెంకటేశ్వరరావు , భద్రాచలం టిఆర్ఎస్ నాయకులు మానే రామకృష్ణ , బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి , కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఇంగువ రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, టిఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి ఐటీసీ పరిశ్రమ కాంట్రాక్టర్లు పాకాలపాటి దుర్గాప్రసాద్, సత్యనారాయణ , టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ

**రుద్రంపూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:**



సింగరేణి ఏరియా లో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపట వేడుకలు ప్రగతి వనం రుద్రంపూర్ నందు జరుపుకోవడం జరుగుతుందని కొత్తగూడెం ఏరియా సేవ అధ్యక్షురాలు జి.మధుర వాణి అన్నారు. ఈ పండగ యొక్క ముఖ్య ఉద్దేశం తెలంగాణ యొక్క సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడం అని, ఈ వేడుకలకు ప్రతి ,ఒక్కరు వారి కుటుంబ సభ్యులతో హాజరై ఆహ్లాదంగా ,గడపాలని ఉద్దేశంతో ఈ వేడుకలు సింగరేణి సంస్థ ఏర్పాటు చేశారని ,ఈ కార్యక్రమంలో బతుకమ్మలను పేర్చి తీసుకొచ్చిన వారికి పోటీలు నిర్వహించి వారికి బహుమతులు బహుకరించడం జరుగుతుందని అలాగే సేవ సభ్యులు కూడా ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ఫ్యామిలీ డే !! బతుకమ్మ కార్యక్రమం ప్రగతివనం, రుద్రంపూర్ నందు జరుపుకునే రోజున బహుమతులను బహుకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి సేవా సభ్యులు వారి కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సేవా సెక్రెటరీ మరియు సేవా సభ్యులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో సేవా అధ్యక్షురాలు జి.మధుర వాణితో పాటు లేడీస్ క్లబ్ సెక్రటరీ సునిత మురళి, సేవా సెక్రెటరీ వై.అనిత, డిజిఎం( పర్సనల్) జీ.వి మోహన్ రావు, కమ్యూనికేషన్ !! సింగరేణి సేవా సమితి అధికారి మరియు సిబ్బంది ఇతర సేవా సభ్యులు పాల్గొనడం జరిగింది.

# విద్యుదాఘాతానికి గురై సిపిఐ సీనియర్ నేత వల్లపిన్ని మృతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:**



మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వల్లపిన్ని సత్యనారాయణ (65) ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై సోమవారం మృతి చెందాడు. ఆకస్మిక సంఘటన గ్రామస్తులను ఒక్కసారిగా కలచివేసింది. సత్యనారాయణ తన ఇంట్లోని విద్యుత్ మోటార్ వేసి ట్రాక్టర్ను నీటితో శుభ్రం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన విద్యుదాఘూతానికి గురయ్యాడు. కొద్దిసేపటి తర్వాత అతని భార్య అరుణమ్మ ఇంట్లో నుంచి బయటికి వచ్చి చూడగా భర్త కింద పడిపోయి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. అందోళనకు గురై పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే ఆయన మృతి చెందాడు. మృతుడికి భార్య అరుణమ్మ, కమారుడు, కుమార్తెలు ఉన్నారు. సత్యనారాయణ మృతితో కొత్తూరు గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఆయన మృతదేహన్ని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు చంద్ర నరేంద్ర కుమార్ సందర్శించి పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ మరణం ఈ ప్రాంత వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యల్లంకి మధు, గార్లపాటి వీరభద్రం, యాసా రోశయ్య, టీడీపీ నాయకుడు యల్లంకి కృ ష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ

**- బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస చారి**

**ఆళ్లపల్లి 22 సెప్టెంబర్ ప్రభాతవార్త:**



దసరా పండగ అంటేనే ఆడబిడ్డలది తెలంగాణలో అతి పెద్ద పండుగ దసరా పండగ ఈ పండగ ప్రాముఖ్యత ఆడబిడ్డలదే తీరొక్కపూలతో బతుకమ్మలు తయారుచేసి ఆటపాటలతోనూ పది రోజులు పండుగ ఎంతో ఉత్సాహంగా ఊరు గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంటుంది ఈ దసరా ఉత్సవాలలో భాగంగా ఆడబిడ్డలకు ఆనందంగా రంగురంగుల చీరలతో తీరొక్కబతుకమ్మలో ఆటలాడాలని మర్కోడు గ్రామానికి చెందిన తాటికొండ శ్రీనివాస చారి సతీమణి రాధిక సోమవారం 50 మంది మహిళలకు వారిసొంత నిధులతో 20వేల రూపాయలతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేశారు. బతుకమ్మలు ఆడే ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేయడంతో చీరలుపంపిణీ చేసిన వారికి మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

# దసరా సెలవులకు ఊళ్ళకు వెళితే జాగ్రత్తలు తీసుకోండి నవరాత్రి

**- బతుకమ్మ వేడుకలను భక్తి వాతావరణంలో జరుపుకోవాలి**

**- జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:**




దసరా పండుగ సెలవుల దృష్ట్యా దూర ప్రాంత ఊళ్లకు వెళ్లేవారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలను కూడా భక్తి వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని జూలూరుపాడు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి ప్రజలను కోరారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. దసరా సెలవులకు ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు పోలీసు స్టేషన్ నందు సమాచారం ఇవ్వడం మంచిదన్నారు. విలువైన వస్తువులు, ఆభరణాలు, నగదు ఉంటే బ్యాంకు లాకర్లో గాని, వెంటగాని ఉంచుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రోడ్డు ప్రయాణ సమయాల్లో కూడా జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులను నమ్మి వస్తువులు ఇవ్వకూడదని తెలిపారు. అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ 100కు కాల్ చేసి సేవలు పొందవచ్చని అన్నారు. దీంతోపాటు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సాహభరిత వాతావరణంలో బతుకమ్మ వేడుకలను గ్రామాల్లో జరుపుకోవాలని కోరారు. బతుకమ్మ వేడుకల వద్ద మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ పెద్దలు పరిశీలన చేయాలన్నారు. పలు గ్రామాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయని, ఆయా ఉత్సవ కమిటీలు నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. బతుకమ్మ వేడుకలు, నవరాత్రి పూజా కార్యక్రమాల వేదికల వద్ద విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు..

# కేజీబీవీ వర్కర్స్ అక్రమ అరెస్టులను ఖండించండి

**- టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గోపాలరావు డిమాండ్**

**జూలూరుపాడు, ప్రభాతవాత్ర, సెప్టెంబర్ 22:**



ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) అనుబంధ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ కార్మికుల డిమాండ్ల సాధనకు ఇచ్చిన సెప్టెంబర్ 22 ఛలో ఎస్పీడి కార్యాలయం ముట్టడి పిలుపును భగ్నం చేసేందుకు చేసిన అక్రమ అరెస్టులను టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. కార్మికుల కనీస వేతనాలను రూ26 వేలకు పెంచాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులను భర్తీ చేయాలని, కుక్, స్వీపర్, స్కావెంజర్, వాచ్ ఉమెన్ పోస్టులకు 10వ తరగతి విద్యార్హత నిబంధన తొలగించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ కల్పించాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులను ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్లపై శాంతియుతంగా జరుప తలపెట్టిన కార్యక్రమాన్ని భగ్నం చేయాలని చూడడం శోచనీయమని ఆయన తెలిపారు. అప్రజాస్వామ్యక చర్యలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని గోపాలరావు డిమాండ్ చేసారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఏజెన్సీలోని షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్ అమలు చేయాలి

**- జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు**

**చుంచుపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:**



విద్యానగర్ కాలనీలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ. సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ జరగబోయే లోకల్ ఎలక్షన్ లలో 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రభుత్వం ప్రకటించే రిజర్వేషన్ లలో ఏజన్సీ ప్రాంతంలోని షెడ్యూల్డ్ కులాలకు వారి జనాభా ప్రకారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. యస్.సి. వర్గీకరణ ప్రకారం వారి, వారి జనాభా నిష్పత్తి ప్రకారం సర్పంచ్., ఎం.పి.టి.సి.,ఎం.పి. పి.,జడ్.పి.టి.సి.స్థానాలలో అవకాశాలు కల్పించాలని ప్రజాపాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని కోరినారు. ఈ సమావేశంలో ఎం.సురేష్, వి.కోటేశ్వరరావు, సి.హెచ్. కిరణ్,కే. మల్లేష్ తదితరులు పాలుగోన్నారు.

# గౌతమ్ పూర్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు..

**రుద్రంపుర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:**



గౌతమ్ పూర్ లో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగింది .మహిళలు సహజమైన వివిధ రంగుల పూలతో పుష్పాలను సేకరించి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను పిల్లలు పెద్దలు వారి బతుకమ్మలని ఆకర్షణీయంగా, అలంకరించారు. అదేవిధంగా డీజే పాటలు పెట్టి కోలాట నృత్యాలుచేస్తూ తెలంగాణ సాంస్కృతిక పాటలతో అందరిని అలరించారు.

# బాబు క్యాంప్ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..

**చుంచుపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:** శ్రీ కనకదుర్గమ్మ వారి మందిరంలో ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు, భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈనెల 22 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ఘనంగా దేవి నవరాత్రులు జరుగుతున్నాయని, శ్రీ కనకదుర్గ అమ్మవారి పాలకమండలి బాబు క్యాంప్, ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. స్థానికులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు.



# కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాల్వంచ రైతులకు భోజన సదుపాయ కార్యక్రమం

పాల్వంచ టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:





యూరియా బస్తాల కోసం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్దకు వచ్చే రైతుల కోసం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతులకు భోజన వసతి కార్యక్రమంలో భాగంగాఈరోజు పాల్వంచ పట్టణంలోని శ్రీ లక్ష్మీ శ్రీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము రైతుల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. భోజనాలు చేయడానికి వచ్చినటువంటి రైతులకు పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో గల దివ్యశ్రీ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ యజమాని తోట సతీష్ ఉచితంగా మినరల్ వాటర్ ను సప్లై చేశారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్దకు దూర ప్రాంతాల నుండి రైతులు యూరియా కోసం వచ్చి మంచినీళ్లు లేక, మధ్యాహ్నం భోజనం లేక ఇబ్బంది పడుతుండటం చూసి కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడిగా ఉన్న తనకు సొసైటీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు ఏదైనా సహాయం చేయాలనె ఉద్దేశంతో గత వారం రోజులుగా మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని కల్పించానని, గత వారం రోజులుగా రైతులకు భోజనం అందించడం తనకు చాలా సంతృప్తిగా ఉన్నదని, ఆరుగాలం కష్టపడి రైతులు ధాన్యం పండించి మన కడుపు నింపుతున్నారని అలాంటి రైతన్న ఆకలితో అలమటిస్తే చూడలేకపోయానని అందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశానని అన్నారు. గత వారం రోజులుగా తాను చేస్తున్న ఈ కార్యక్రమాన్ని చూసి ఈరోజు పాల్వంచ పట్టణంలోని శ్రీ లక్ష్మీ శ్రీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము స్వచ్ఛందంగా రైతులకు భోజనాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన ,రైతుల తరఫున పాల్వంచ సొసైటీ తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో రైతులు ఎక్కడైనా ఇబ్బంది పడితే సమాజంలోని మలాంటివారు ముందుకు వచ్చి వారిని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ శ్రీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారుమూళ్ల కిరణ్, పూజాల ప్రసాద్, కొట్టె రాఘవేంద్ర (రవి), తోట లోహిత్ సాయి, గోవాడ గుణ గోవాడ చరిత్, కుంపటి శివ, కూరెల్లి మురళి మోహన్, యాకూబ్, పాండు, ఆదిల్, ఆలీ, చంటి, తోట సతీష్, ప్రణయ్, లక్ష్మణ్, పమ్మి సాయి, అల్లి సాయి, బాలు, రాజు, కోడి జస్వంత్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# భవిత కేంద్రం నిర్మాణంతో దివ్యాంగుల జీవితాల్లో కొత్త వెలుగులు

- భవిత కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన...
- దివ్యాంగుల పిల్లలందరికీ హైదరాబాదులో వైద్య సేవలు చేయిస్తా
- జారే ఆదినారాయణ

చంద్రుగొండ ప్రభాతవార్త :



భవిత కేంద్రం నిర్మాణంతో దివ్యాంగుల జీవితాల్లో కొత్త వెలుగులు రాబోతున్నాయని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం చంద్రుగొండ మండల ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న భవిత కేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులకు అలిన్కో కంపెనీ ద్వారా మంజూరైన (టి.ఎల్.ఎం) టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లను దివ్యాంగుల పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజా ఆరోగ్యం ప్రజా సంక్షేమం రెండు కళ్ళు లాంటివి అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీలు, కల్పించడం ఓ భాగమైతే నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందులో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా తొలిసారిగా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో భవిత కేంద్రం భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రం ద్వారా దివ్యాంగులు పుట్టుకతో వచ్చిన వినికిడి సమస్య, అంగవైకల్యం, పిల్లలు పెరిగన నడవకపోవడం, ఐడి సమస్యలు ఉన్నవారికి ఈ కేంద్రం ద్వారా ఫిజియోథెరపీ, ఇక్కడ పరికరాల ద్వారా వారికి విద్యా బోధన అందించడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో ఎక్కువగా చిన్న పిల్లల్లో తల సేమియా వ్యాధి అధికంగా ఉండటం వల్ల నిరుపేదలు పిల్లలకు వైద్య సేవలు చేయించలేక ఇబ్బందులు పడుతున్నారు. వారికోసం కూడా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే నియోజకవర్గ కేంద్రంలో తల సేమియా కేంద్రాన్ని ఏర్పాటు చేసి చిన్నారులందరికీ ఉచిత వైద్యంతోపాటు రక్తాన్ని కూడా అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే అశ్వారావుపేట లో ప్రత్యేకంగా తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం కూడా బ్లడ్ డొనేషన్ క్యాంపు ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలా వైద్యం కోసం ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించడం జరుగుతుందన్నారు. అలాగే వీరందరిని దసరా పండుగ తర్వాత నా సొంత ఖర్చులతో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి చిన్నారులందరినీ హైదరాబాద్ లోని నిమ్స్ వైద్యశాలకు తీసుకుని వెళ్లి చిన్నారులందరికీ సాధ్యమైనంత వరకు శాస్త్ర చికిత్సలు, వినికిడి యంత్రాలు, ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ ఎస్ కే సైదులు, తహశీల్దార్ బి సంధ్యారాణి, మండల విద్యాశాఖ అధికారి మహంకాళి సత్యనారాయణ, ఐఈడి మండల కోఆర్డినేటర్ సిరికొండ శుభాకర్, ఫిజియోథెరపీ షేక్ సుమయ్య తబస్స, దివ్యాంగుల ప్రత్యేక ఉపాధ్యాయుడు సురేష్ బాబు, ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ్, సిఆర్పి సేవియా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దాసరి మని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, మండల అధ్యక్షుడు సారేపల్లి శేఖర్, మాజీ ఎంపీపీ గుగులోతు బాబు, కీసరి కిరణ్ రెడ్డి, ఉప తల ఏడుకొండలు బడుగు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:





శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మొదటిరోజు సోమవారం పాల్వంచ మండలం కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి ) లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కలిశస్థాపన పూజ, హోమపూజలు, గోపూజలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, దీదిలీళీ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ శ్రీగిది యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, దారా చిరంజీవి, గంధం నరసింహారావు, సందు ప్రభాకర్, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, సాంబయ్య, డిష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే జారె

చంద్రుగొండ ప్రభాతవార్త:





చంద్రుగొండ మండల పర్యటనలో భాగంగా సోమవారం మండలానికి వస్తున్న క్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సీతాయిగూడెం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ మహిళ తీవ్రంగా గాయపడిన పరిస్థితిని గమనించిన వెంటనే స్పందించి తన సొంత వాహనంలోనే గాయపడిన మహిళను చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం పంపించే వరకు పూర్తి బాధ్యత స్వయంగా తీసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కంటే విలువైనది మరేదీ లేదన్నారు ఎవరైనా ఇబ్బందిలో ఉన్నప్పుడు వెంటనే అండగా నిలవడం మనందరి కర్తవ్యమని తెలిపారు

# దసరా శివన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :



సనాతన సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పండుగలలో శరన్నవరాత్రికి ప్రత్యేక స్థానం ఉంది. చెడుపై మంచి గెలిచిన విజయానికి ప్రతీకగా దసరాను జరుపుకుంటారు. ప్రతి ఏటా జరుపుకుంటున్న ఉత్సవాల్లో భాగంగానే సోమవారం మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు. ఈ తొమ్మిది రోజులలో దుర్గాదేవి తొమ్మిది అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ప్రతి రోజూ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, నైవేద్యాలు సమర్పించి భక్తిని చాటుకోనున్నారు. మండలంలోని జూలూరుపాడు, వెంగన్నపాలెం, పాపకొల్లు, కాకర్ల, అనంతారం, రామచంద్రాపురం, గుండెపుడి పలు గ్రామాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. తొలిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. జూలూరుపాడు సాయిబాబా దేవాలయం నుంచి అమ్మవారి విగ్రహాలను ట్రాక్టర్ల పై మేళ తాళాలతో ఊరేగింపుగా గ్రామాల్లోకి తీసుకువెళ్లారు. ఊరేగింపులో మహిళల కోలాటాల నృత్యాలు అలరించారు. యువకులు ఉత్సాహంగా బాణాసంచా కాల్చారు..

# పేరుకే మెనూ - పెట్టింది తిను

**- బోనకల్ బీసీ గురుకుల ప్రిన్సిపాల్ నిర్వాహకంపై చర్యలు తీసుకోవాలి..**

**- గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్**

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఆర్ఓకి వినతి**

బోనకల్, ప్రభాతవార్త :



పేరుకే మెనూ పెట్టింది...తిను అంటూ వ్యవహారిస్తున్న బోనకల్ బీసీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ..ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం లోని పరిష్కృతిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డి ఆర్ వో కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మదుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ బోనకల్ బీసీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, సక్రమమైన మెనూ అందించకుండా ప్రభుత్వం పేరుకే మెనూ అందిస్తుందని నేను పెట్టిందే తినాలని విద్యార్థులను హుకుం జారీ చేయడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలో సమస్యలు విలేయతాండం చేస్తున్న ప్రిన్సిపాల్ మాత్రం పట్టి పట్టినట్లుగా ఎవరిస్తుందని లక్ష్మణ్ అన్నారు ఇటీవల బీసీ గురుకుల లో ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఏఐఎస్ఎఫ్ ప్రతినిధి బృందం బీసీ గురుకులానికి వెళ్లగా ఇక్కడ మీకేంటి పనిని ప్రిన్సిపాల్ జ్యోతిర్మయ్ తోపాటు సిబ్బంది విద్యార్థి నాయకులు పట్ల దురుసుగా వ్యవహరించారని ఇదే విషయంపై జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లిన ఇటువంటి స్పందన లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బోనకల్ బీసీ బాలుర గురుకుల ప్రిన్సిపాల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని అదేవిధంగా పై అధికారులు గురుకులాలను విధిగా తనిఖీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగుల్ మీరా మధు శివ వంశీ సురేషు జిల్లా నాయకులు నరేందర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు...

# 100 పడకల ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలి

**- సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు**

మధిర సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :



మధిరలో నిర్మాణం పూర్తి చేసుకున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ని వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ నాయకుల బృందం వంద పడకల ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలోమధిర 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఎన్నో పోరాటాలు నిర్వహించామని అయినా ఈ పాలకుల నిరక్ష ్యం వల్ల నేటికీ కూడా ప్రారంభం కాకుండా నిరుపయోగంగా ఉన్నదన్నారు. సిపిఎం పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న ఆనాటి బోడెపుడి వెంకటేశ్వరరావు కట్టా వెంకట నరసయ్య మధిర ప్రాంతం పేద మధ్యతరగతి వర్గాలు వ్యవసాయ కూలీలు రైతులు ఎక్కువగా నివసించే ప్రాంతమని ఈ ప్రాంతానికి ఏరియా హాస్పిటల్ అవసరమని ఆనాడే గుర్తించి కృషి చేసినారన్నారు.కొత్త ఆసుపత్రిని ప్రారంభించకపోవడం వల్ల పాత హాస్పటల్ని పట్టించుకోకుండా ఉండటం వల్ల ప్రజలు సౌకర్యాలు లేక ఇబ్బంది పడడమే కాకుండా, పాత హాస్పటల్ అభివృద్ధిపరిచే దిశ కూడా చేయటం లేదని, అందువల్ల ఈ ప్రాంత ప్రజలు ఏ కొంచెం అనారోగ్యమైన దూర ప్రాంతమైన ఖమ్మం వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా రూ.34 కోట్ల తో నిర్మించి పూర్తి అయిన ప్రభుత్వ ఆసుపత్రిని రాజకీయాలు చేయకుండా ప్రజల అవసరాలను దృష్టి పెట్టుకొని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి ప్రత్యక్ష ఉద్యమాలను నిర్వహించి హాస్పటల్ ప్రారంభించే దాకా నిరంతర పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి, నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, పెంటి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మధిర సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :




రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి సిఫారసుతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ద్వారా మంజూరైన రూ.90వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఆమె ముఖ్య అనుచరుడు జవ్వాజి ఆనందరావు పంపిణీ చేశారు.పట్టణంలోని ఎంపీ రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చెక్కులను లబ్ధిదారులు పెరుమాల లక్షి ్మ రూ.60వేలు, నంద్నిగ నాగేష్రూ 32వేలు చెక్కులు అందజేశారు.

# టిటిడి కళ్యాణ మండపం పునః ప్రారంభం

కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త





రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, జిల్లా ఆర్యవైశ్య సంఘం పసుమర్తి చంద్రరావు, అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, టిటిడి కళ్యాణ మండపం ఇన్చార్జులు రాము, రుక్మిణి దేవి కల్లూరు లోని టీటీడీ కళ్యాణ మండపం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ కళ్యాణ మండపం మరమ్మత్తులు దృష్ట్యా శుభకార్యాలు నిలిచిపోవడంతో మరమ్మత్తులు అనంతరం సోమవారం దీనిని పున ప్రారంభించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సత్యంబాబు, లక్కినేని కృష్ణ, దుర్గాప్రసాద్, ఆళ్లకుంట నరసింహారావు, కె.వి.ఆర్ సత్యనారాయణ రెడ్డి, పెద్దబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్మాణం కోసం విద్యార్థులను సిద్ధం చేయండి...

**- డిస్టిక్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు**

బోనకల్, ప్రభాతవార్త:




స్థానిక జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని అధ్యక్షతన వ ఋ ఖ్య అ తి ది: గా ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ నర్సింగ్. శ్రీనివాసరావు బోనకల్ కళాశాలలో సోమవారం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ గురించి మాట్లాడుతూ స్పెషల్ క్యాంపు నిర్వహణ కోసం విద్యార్థులను సంసిద్ధం సిద్ధం చేయాలని . ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు అందరూ మంచి క్రమశిక్షణతో చదువుకోవాలని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని. స్పెషల్ క్యాంప్ నిర్మాణానికి సన్నద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ అంతోటి.తిరుపతి రావు, అధ్యాపకులు జోనాతాన్ బాబు ,రాజేంద్ర కుమార్ ,లక్షీ ్మకాంతం , రామకృష్ణ , రమేష్ ,రాజేందర్ , ప్రియ కుమార్ రెడ్డి , ఏ యు యం కృష్ణ, శాంతిప్రియ , గ్రంథ పాలకులు ఏ మోహన్, యు డి సి మదర్, జస్వంత్, అరుణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# భట్టి కృషితో మంజూరైన రూ.27 లక్షల సిఎంఆర్ చెక్కుల పంపిణీ

మధిర సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :



మధిర శాసనసభ్యులుడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫార్సు తో మంజూరు అయిన రూ.27 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయం కేశవ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిషోర్ పట్టణ కమిటీ అధ్యక్షుడు రమణగుప్త మధిర పట్టణం, రూరల్ కు చెందిన 72 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో చావా వేణు నిడమానూరు వంశీకృష్ణ, అద్దంకి రవి కుమార్,గోపి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్డర్ కేసుల్లోని నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, ప్రభాతవార్త సెప్టెంబర్ 22:**

జిల్లాలోని అశ్వారావుపేట మణుగూరు, కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో నమోదైన మర్డర్ కేసుల్లోని నేరస్తులకు శిక్షలు పడే విధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు డ్యూటీ అధికారులను సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా లోక్ అదాలత్ ద్వారా అత్యధికంగా కేసుల పరిష్కారంలో ప్రతిభ కనబరిచిన చుంచుపల్లి, సుజాత నగర్ కోర్టు డ్యూటీ అధికారులను కూడా ఈ సందర్భంగా అభినందించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవిడి లక్ష్మీ కృ,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ లావణ్య, విశ్వశాంతి, రాజారావు గార్లను, మణుగూరు కోర్టు డ్యూటీ అధికారి అశోక్,కొత్తగూడెం 3టౌన్ కోర్ట్ డ్యూటీ అధికారి హేమీలాల్, అశ్వారావుపేట కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నాగేశ్వరరావు లను మర్డర్ కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసినందులకు గాను, సుజాతనగర్ కోర్ట్ డ్యూటీ అధికారి మోహన్,కొత్తగూడెం 3టౌన్ పిఎస్ రిసీదిలీ కోర్ట్ డ్యూటీ అధికారి శోభన్ లను ఇటీవల లోక్ అధాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేసినందుకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,3టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్,కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై రాఘవ, తదితరులు పాల్గొన్నారు.





# దసరాకు ముందే రహదారుల నిర్మాణం పూర్తి చేయాలి

**- కలెక్టర్లను ఆదేశించిన సీఎం**

**- వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం ప్రభాతవార్త సెప్టెంబర్ 22:**





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు నేషనల్ హైవేస్ డి ఈ శైలజ ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో పాల్గొన్నారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కర్మయోగి అభియాన్ పథకం అమలుపై విస్తృతంగా అవగాహన

**- మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫైర్స్ జోనల్ మేనేజర్‌కు తెలిపిన ఐటిడిప పిఓ**

**భద్రాచలం ప్రభాతవార్త :**



తెలంగాణ, కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు నేరుగా అందించడానికి ప్రవేశపెట్టిన ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలుపై గ్రామాలలో చేపట్టవలసిన కార్యాచరణ గురించి సంబంధిత అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందనీ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫైర్స్ జోనల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ సింగ్ కు తెలిపారు.సోమవారం తన ఛాంబర్ లో మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫైర్స్ ఢిల్లీ నుండి వచ్చిన ప్రదీప్ కుమార్ సింగ్ జోనల్ మేనేజర్ పిఓను కలిసి ఆది కర్మయోగి అభియాన్ పథకం కార్యక్రమాల అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పిఓ మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న నిరుపేదలైన గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు నేరుగా వారి దరి చేరడానికి జిల్లా కలెక్టర్ సూచనల మేరకు డి ఎం టి లకు ప్రత్యేక శిక్షణ అందించి గ్రామాలలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని అలాగే గ్రామాలలో సాథీ, సహాయోగులను మరియు ఎన్జీవోస్ ను ఏర్పాటు చేసుకునే విధంగా సూచించడం జరిగిందని, ప్రతి గ్రామానికి నోడల్ ఆఫీసర్ ను నియమించి, పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు తెలిసే విధంగా ప్రచారం చేయించడం జరిగిందని, గ్రామాల వారీగా జరిపే కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ను ప్రకటించడం జరిగిందని అలాగే గ్రామాలలో రచ్చబండ, గ్రామ సభలకు సంబంధించిన అన్ని వివరాలు పొందుపరిచి గ్రామస్తులందరూ ఒక దగ్గర కూడుకొని చర్చించి అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపట్టే సంక్షేమ పథకాలు మరియు గుర్తింపు కార్డులు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. అనంతరం మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ జోనల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు వివిధ రకాల గుర్తింపు కార్డులను అందించి వారి జీవనోపాధికి వెసులుబాటు కల్పించడానికి ఆది కర్మయోగి అభియాన్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ కార్యక్రమం యొక్క తీరుతెన్నులను పరిశీలించడానికిరావడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

# అర్హులకు పథకాలు చేరవేయడమే ఆది కర్మయోగి అభియాన్ లక్ష్యం

**- సమస్యలు కేంద్రీకరించి పరిష్కారాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం**

**- గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం**

**- ఐటీడిఎ పిఓ బీ.రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు చెందే విధంగా ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో సమస్యలను కేంద్రీకరించి పరిష్కారాలకై ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ జోనల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ సింగ్ మరియు ఇతర అధికారులతో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని ఆది కర్మయోగి అభియాన్ పథకం విజయవంతం చేయడానికి తీసుకున్న కార్యాచరణ గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలోని 19 మారుమూల మండలాలలోని 130 గ్రామాలలో ధర్తీ ఆభాజాన్ మరియు ఆది కర్మయోగి అభియాన్ పథకం మంగళవారం నాడు దుమ్ముగూడెం మండలంలోని నడికుడి సింగవరం గ్రామాలలో లాంచనంగా ప్రారంభిస్తున్నామని, గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలు మరియు ఆదివాసి గిరిజనులకు కావలసిన గుర్తింపు కార్డుల వివరాలు, గ్రామాలలో మౌలిక వసతుల కల్పనలు తెలుసుకోవడానికి గ్రామస్తుల సమక్షంలోనే ఆదివాసి సేవా కేంద్రాలు ప్రారంభించి, రచ్చబండ మాదిరిగా గ్రామసభ ఏర్పాటు చేసి అంతకంటే ముందు గ్రామంలో మరియు ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకొని ఏర్పాటుచేసిన గ్రామ సభలో తీర్మానం చేసి గ్రామసభ ఆమోదం పొందిన ప్రతిపాదనలు సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ కి పంపించి నిధులు రాగానే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. రచ్చబండలు జరిగే ప్రతి గ్రామంలో పండుగ వాతావరణముల యువకులకు మరియు పిల్లలకు వివిధ రకాల పోటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం బతకమ్మ నవరాత్రులు జరుగుతున్నందున మహిళలతో బతుకమ్మ ఆటలు ఆడుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరం కలిసి 2030 సంవత్సరం నాటికి గ్రామపంచాయతీలు అభివృద్ధి దిశగా వెళ్లే విధంగా ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారము నిర్వహించి సమస్యలన్నీ పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి అధికారులు ప్రజలు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ నుంచి ప్రదీప్ కుమార్ సింగ్ జోనల్ ఆఫీసర్ మరియు అబ్జర్వర్ సమక్షంలో మరియు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ జిల్లా నోడల్ అధికారి పర్యవేక్షణలో అక్టోబర్ రెండో తారీకు వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమాలు సక్రమంగా జరగడానికి స్టేట్ లెవెల్ లో ఏడుగురు మాస్టర్ శిక్షకులకు శిక్షణ అందించడం జరిగిందని, 19 మండలాల్లోని 130 గ్రామాలలో తిరిగే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి 130 గ్రామాలలోని గిరిజన ప్రజలకు ఏ విధంగా మోటివేషన్ చేయాలో గ్రామాలలో పర్యటించి చేయవలసిన కార్యాచరణ గురించి ఈ బృందాలు వివరాలు సేకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆది కర్మయోగి అభియాన్ జిల్లా నోడల్ ఆఫీసర్ డేవిడ్ రాజ్, డిఎంటిలు మధువన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌వీఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
స్థానిక శ్రీనివాస్ నగర్ లో ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో బతుకమ్మ దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాఠశాలకు వచ్చి పూలతో బతుకమ్మలను అలంకరించుకొని తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ కిషోర్, కొండ శ్రీధర్ రావు ఉమా కిషోర్ పాల్గొని,వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగకు చాలా ప్రాముఖ్యం ఉందని,ఈ కాలంలో దొరికే వివిధ రకాల పూలను వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లుతూ,అందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దైవమాత ఆశీర్వాదంతో భక్తులకు సంపూర్ణ స్వస్థత

**- ఖమ్మం మేత్రాసనం ప్రోక్రేటర్ ఫాదర్ సూరేపల్లి ఐజక్**

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:**
దైవమాత మేరీ మాత ఆశీర్వాదంతో భక్తులందరికీ సంపూర్ణ స్వస్థత కలుగుతుందని ఖమ్మం మేత్రాసనం ప్రోక్రేటర్ ఫాదర్ సూరేపల్లి ఐజక్ తెలియజేశారు. అద్భుతాల మేరీ మాత దేవాలయంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోని ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఫాదర్ జయరాజు, ఫాదర్ థామస్, ఫాదర్ జోజి, సిస్టర్ సుజాత, బ్రదర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ ఐజక్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు తన నిత్యజీవితంలో చేసిన అద్భుతాలు, చేసిన సేవా కార్యక్రమాలు బోధించారు. యదార్థ జీవితం, ధనాపేక్ష లేని జీవితం, మనిషిని ఒక ఉన్నతునిగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. దేవ మాత మరియు తల్లి ఎంతోమంది భక్తుల కుటుంబాలలో గొప్ప గొప్ప అద్భుతాలు చేస్తూ ఆశీర్వాదాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ ప్రార్థన కార్యక్రమంలో



మణుగూరు, జూలూరుపాడు, నల్గొండ, కోదాడ, విజయవాడ తదితర సుదూర ప్రాంతాల నుండే గాకుండా 50 గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోని ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ అనుదీప్
- కారుణ్య నియామకాలకు ఖాళీల జాబితా సమర్పించాలి
- పాఠశాలల్లో మౌలిక వసతులపై నివేదిక కోరిన కలెక్టర్
- రైతుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు



**ప్రభాతవార్త ఖమ్మం, సెప్టెంబర్ 22:**
ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలు స్వీకరించిన ఆయన, అధికారులను వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాలు చేపట్టేందుకు జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సబార్డినేట్ పోస్టుల ఖాళీల జాబితాను వారం రోజుల్లో అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అలాగే యూడైస్ పోర్టల్ ప్రకారం విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్ లేని పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలను



వారానికి ఒకసారి తనిఖీ చేసి, భోజన నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన పలు సమస్యలపై నిర్ణయాలు తీసుకున్నారు. రేషన్ షాపు డీలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసిన ఎం.హరి శ్రావణ్ కుమార్ సమస్యను పౌర సరఫరా అధికారికి రాసి పరిష్కరించాలని చెప్పారు. భూ పంపిణీ పథకం కింద కేటాయించిన భూమికి దారి కబ్జా సమస్యపై తహసీల్దార్‌ను చర్యలకు ఆదేశించారు. అలాగే పెసర్ల పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం మార్కెటింగ్ అధికారిని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వంద పాటలు వంద మంది గాయకులు

- వి ఎంఎన్ కల్చరల్ ఆర్గనైజేషన్ చే వినూత్న ప్రయోగం
- ప్రపంచ రికార్డుకై ఏర్పాట్లు

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** వంద సినిమా పాటలు..ఒకే వేదికపై వందమంది గాయనీ గాయకుల ప్రదర్శన వీక్షించబోతున్నారు ఖమ్మం కళాభిమానులు. ఈ ప్రయోగం ఒకింత ఆశ్చర్యంగా అనిపిస్తున్నప్పటికీ ఇది నిజం.ప్రముఖ గాయని వంజా మాలతి ఆధ్వర్యంలోని వంజా మాలతి నాయుడు(వి ఎం



ఎన్)కల్చరల్ ఆర్గనైజేషన్ ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా త్వరలో ఈ బృహత్ కార్యక్రమం నిర్వహించబోతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన వందమంది గాయనీ గాయకులచే ఈవెంట్ నిర్వహిస్తున్నామని ఒక్కో సింగర్ ఒక్కో పాట ఆలపిస్తారని ప్రపంచ రికార్డు సాధన కోసం ఈ వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు వి ఎంఎన్ కల్చరల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు వంజా మాలతి తెలిపారు.




## దుర్గాదేవి మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**- నిర్వాహకులకు పోలీస్ కమిషనర్ సూచన**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**



దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మ ఆడతారు కాబట్టి బహిరంగ ప్రదేశాలు అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.

## వైభవంగా కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్22, ప్రభాతవార్త :**



బతుకమ్మ సంబరాల్లో భాగంగా సోమవారం రెండోరోజు కలెక్టరేట్ లో సంక్షేమ శాఖలచే అటుకుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ శాఖ ఆర్సి ఓ అరుణకుమారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా ఐటీఐలో బతుకమ్మ సంబురాలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:**

మణుగూరు ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీలలో సోమవారం నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగ కు ఒక ప్రత్యేక విశిష్టత ఉన్నది అన్నారు. తొమ్మిది రోజులపాటు పువ్వులతో ప్రత్యేక బతుకమ్మలను తయారు చేసి మహిళలు ఆటపాటలతో ఎంతో సంబరంగా జరుపుకుంటారన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే బతుకమ్మ సంబరాలను ముందు తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో కళాశాలలో ఈ బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. నేటి యువతీ యువకులు మన సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా ఉండాలన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు భవిష్యత్




తరాలకు అందించే బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బతుకమ్మలతో ఆడి పాడి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ సూపర్ ఇంటెండెంట్ టిఎన్ జ్యోతి రాణి ఏటీవోలు ఎం శ్రీనివాసరావు జి వి కృష్ణారావు ఏ నర్సయ్య వేణుగోపాల్ నాయుడు ఐటిఐ ఏటీసీ సిబ్బంది భాగ్యమ్మ దేవ కరుణ, నవీన్, భాగ్యమ్మ, మధు భార్గవ్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించిన ప్రభుత్వం

**- టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:**

రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ప్రకటించిన సింగరేణి లాభాల వాటాలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించిందని, గత సంవత్సరం ఇచ్చిన రూ 5వేలకు అదనంగా కేవలం రూ. 5 వందలు పెంచి రూ.5,500 ప్రకటించడం దుర్మార్గమని, ఇది సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను దగా చేయడమేనని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, (టియుసిఐ అనుబంధం) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో విలేకర్ల తో మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తూ, సంస్థ లాభాలకు కాంట్రాక్ట్ కార్మికులే ప్రధాన కారణం అవుతున్నప్పటికీ, సింగరేణి



కాంట్రాక్ట్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వివక్ష, నిరక్ష్యం ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. సింగరేణి కి లాభాలు కాంట్రాక్ట్ కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ, వారి కడుపు కొట్టడం వల్లనే వస్తున్నాయన్నారు. వారి శ్రమతో వచ్చిన లాభాలలో వారికి సరైన వాటా ఇవ్వకపోవడం, కేవలం రూ.5 వందలు పెంచి రూ.5,500లు ప్రకటించడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం కూడా రానున్న కాలంలో కాంట్రాక్ట్ కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్షత విడనాడి లాభాల వాటా పై పునరాలోచన చేయాలని, వారి వేతనాల పెంపు పై దృష్టి

## దేవీ నవరాత్రులు ప్రారంభం

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:**

అశ్వాపురం మండలంలోని, మొండికుంట, రామచంద్రాపురం ,జగ్గారం, మిట్టగూడెం తదితర గ్రామాల్లో దేవీ నవరాత్రుల కార్యక్రమాలు సోమవారం నుండి ప్రారంభమైనవి ఈ ఉత్సవాలలో భాగంగా నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న ఆయా మండపాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని ప్రతిష్టించారు.దేవీ నవరాత్రుల ఉత్సవాలు అనేవి హిందూ సాంప్రదాయంలో అతి ముఖ్యమైన పండుగ.అమ్మవారికి తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలతో అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో గల రాజీవ్ స్ట్రీట్ నందు రాజీవ్ స్ట్రీట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నవరాత్రులలో అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తారని



తెలిపారు ఈరోజు బాలా త్రిపుర సుందరి దేవి రూపినిగా భక్తులకు దర్శనమిచ్చారని పేర్కొన్నారు,అమ్మవారి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరారు. గ్రామంలోనిభక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాజీవ్ స్ట్రీట్ అసోసియేషన్ సభ్యులు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ఖని బస్సు సర్వీస్ కొనసాగించాలి

**- మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాత వార్త, సెప్టెంబర్ 22 :**

మణుగూరు ఆర్టీసీ డిపో అధికారులు తీసుకునే నిర్ణయాలతో సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు.. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ప్రతి రోజు తెల్లవారు జామున 05 గంటలకు వెళ్ళే గోదావరి ఖని సూపర్ లగ్జరీ సర్వీస్ తాత్కాలికంగా నిలుపుదల చేయడం, 06 గంటల సమయంలో ఉన్న గోదావరి ఖని ఎక్స్ ప్రెస్ సర్వీస్ ను భూపాల పల్లి ఏరియా వరకే పరిమితం చేయడం వల్ల గోదావరి ఖని ఏరియా కు



రాకపోకలు సాగించే ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు... ముఖ్యంగా పండుగ సీజన్ లో ఇలాంటి నిర్ణయాలు చేయడం సరికాదన్నారు. సింగరేణి ప్రాంతమైన మణుగూరు ఏరియాలో అధిక సంఖ్యలో కార్మికులు గోదావరి ఖని ఏరియాకు చెందిన వారే అధికంగా ఉన్నారని , తెల్లవారు జామున 05 గంటల ఉన్న సర్వీస్ రద్దు చేయడం వల్ల మహిళలు ఇతర సమయాల్లో ఉన్న అర్ టి సి సర్వీస్ లలో ప్రయాణం చేయవలసి వస్తుందని, ప్రయాణం దూరం కావడం వల్ల వారు గమ్యస్థానాలకు చేరుకునేసరికి రాత్రి సమయం అవుతుందని దానివల్ల ఒంటరిగా మహిళలను ప్రయాణం చేయించాలంటే భయాందోళనలకు గురి అవుతున్నారని ఆయన తెలిపారు. మహిళల రక్షణను దృష్టిలో ఉంచుకొని అర్ టి సి యాజమాన్యం పాత పద్ధతిలో గోదావరి ఖని ఎక్స్ ప్రెస్ సర్వీస్ కొనసాగించాలని అర్ టి సి యాజమాన్యాన్ని కోరారు.

## క్రొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు**

**పినపాక,ప్రభాత వార్త,సెప్టెంబర్ 22:**

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండల వ్యాప్తంగా పోలీస్ శాఖ అప్రమత్తం ఉంటూ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరావు తెలియజేశారు.మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నేపథ్యంలో జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని అయన అన్నారు.ఇ బయ్యారం సర్కిల్ పరిధి



పోలీస్ స్టేషన్ లో తనిఖీలు చేపడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు సేకరిస్తున్నామని అయన తెలిపారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసువారికి సమాచారం అందించాలని, అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సూచించారు.




## ఊరెళ్తున్నారా.. జరభద్రం..

**- అప్రమత్తత లేకుంటే ఇల్లు గుల్ల...**

**- ఎస్సై పివిఎన్ రావ్**

**కరకగూడెం, ప్రభాతవార్త:**



దసరా పండుగ పురస్కరించుకొని స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు తమ సొంత గ్రామాలకు కాని,ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారని,ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని,ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని కరకగూడెం ఎస్సై పివిఎన్ రావ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దసరా పండుగ వేల దొంగతనాల నియంత్రణకు మండల ప్రజలకు పలు సూచనలు చేశారు.ఇంట్లో బంగారు నగలు ,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమమని, ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలన్నారు.ద్విచక్రవాహనాలు,కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి.రోడ్లపై నిలుపరాదని, ఊళ్ళకు వెళ్లే వారు ఇంటి లోపల,ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదన్నారు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలన్నారు.ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు.సిసి కెమెరా లను ఇంటర్నెట్ కు అనుసంధానం చేసి మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందన్నారు.ఇండ్లలో నుండి బయటకు వచ్చే ముందు గ్యాస్ లివర్ తప్పని సరిగా ఆఫ్ చేయడం,షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రతలు పాటించాలని,ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలన్నారు.తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలన్నారు.అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలన్నారు.ప్రయాణాలలో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ,జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకొని,సంతోషకర వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని సూచించారు.

## రేషన్ డీలర్లతో సమావేశమైన తహాశీల్దార్ మణిధం

**.ఆశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్22 :**

అశ్వాపురం మండలంలోని సివిల్ సప్లై డీలర్లతో తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ మణిధర్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రజలందరికి అందేలా చూడాలని,షాపులు సమయ పాలన పాటించాలని ప్రతి నెల మొదటి తేదీ నుండి 15 వ తేదీ వరకు ఇవ్వాలని,డీలర్లు ప్రజలతో సఖ్యతగా ఉండాలని,బియ్యం నిల్వల్లో,రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలు జరిగితే సహించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు కొడాలి వెంకటేశ్వర్లు,మండలంలోని రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా విజయదశమి జరుపుకోవాలి..

ఇల్లందు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:



భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో విజయదశమి జరుపుకోవాలని ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రభాను సూచించారు. సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులతో పోలీస్ స్టేషన్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 రోజుల పాటు నిర్వహించే పూజా కార్యక్రమాలు సందర్భంగా సూచనలు, సలహాలు పాటించాలన్నారు. భక్తిశ్రద్దలతో, సాంప్రదాయబద్దంగా పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, ఎలాంటి వర్గ విభేదాలు, మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు లేకుండా మతసామరస్యాన్ని పాటించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. మండపం వద్దకు వచ్చి ప్రతి భక్తుడు మహిళలు, పిల్లల పట్ల సోదర భావంతో మెలగాలన్నారు. పోలీస్ శాఖ నిర్ణయించిన సమయం మేరకు రాత్రి 9 గంటలలోపే జమ్మి గ్రౌండ్ వద్దకు ఊరేగింపు విగ్రహాలను చేర్చాలని కోరారు. డిజె సౌండ్ బాక్స్ ను నిషేధించడం జరిగిందని, సాధారణ సౌండ్ బాక్స్ లతో ఊరేగింపుగా ఎవరికి ఇబ్బందులు కలవకుండా జెకె కాలనీలో నిర్వహించే దసరా ఉత్సవాల వద్దకు వారి ఉత్సవ విగ్రహాలను చేర్చుకొని ప్రశాంతంగా ఇంటికి తిరిగి వెళ్లాలన్నారు. వాతావరణ పరిస్థితులు సైతం అనుకూలంగా లేవని దీని దృశ్య ప్రజలు నిర్వాహకులు, భక్తులు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ నిబంధనలు ఉల్లంఘిస్తే వారి పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి మండపం వద్ద పోలీస్ గస్తీ ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ ఘర్షణ, సంఘటనలు చోటు చేసుకున్నా పూర్తి బాధ్యులు మండపం నిర్వాహకులేనన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు ఎస్సైఓ తాటిపాముల తాటిపాముల సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో వాహనాల తనిఖీ

గుండాల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :



మండలంలోని నర్సాపురం సమీపంలో సీఐ రవీందర్, ఎస్సై సైదా రవూఫ్ లు సిబ్బందితో కలిసి సోమవారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగించే ప్రతీ వాహనాన్ని నిలిపి క్షుణ్ణంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లా డుతూ.. మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన పోలీస్ వారికీ సమాచారం అందించాలని అన్నారు.

## అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: టిడిపి

గుండాల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :



గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినెంట్ వర్కర్ల సమస్యలు పరిష్కారించాలని టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు తోలెం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న కార్మికుల,గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని టైమ్ స్కేల్ అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని పూర్తికాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండాల మండలంలోని గుండాల, మామకన్ను, కాచనపల్లి, శంభునిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు గత పక్షం రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడం శోచనీయమన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు ఇల్లందుల నరసింహులు, చీకటి యాకయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు మధు మండల నాయకులు వాగబోయిన కృష్ణ, వాగబోయిన నరసయ్య, తాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కన్వీనియన్స్ డ్రైవర్ల సమ్మె, జిఎం ఆఫీస్ ముందు ధర్నా

**- సంఘీభావం తెలిపిన ఏఐటియుసి, ఐఎంటియ సి నాయకులు**

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :

ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి వాహనాల డ్రైవర్లు తమ సీఎం పీఎఫ్ లెక్కలు చెప్పాలని విధులు బహిష్కరించి జిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.భూక్యా రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో అద్దె వాహన డ్రైవర్లు తమ రెక్కలు ముక్కలు చేసుకుని చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారని ఆ చాలీచాలని జీతంలో సీఎం పిఎఫ్, ప్రతినెల, 10,000, 9,000, 7,500, 12 గంటల డ్రైవర్లకు 16 గంటల డ్రైవర్లకు 8 గంటల డ్రైవర్లకు ప్రతినెలా కట్ చేస్తున్నారని ఈ డబ్బులు వారి యొక్క సీఎం పిఎఫ్ ఖాతాలో జమ కాకపోవడం వలన ఆందోళనకు దిగారని వారన్నారు. వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపించకపోతే వారి అకౌంట్లో పైసలు జమ చేయకపోతే ఇది సింగరేణి వ్యాప్తంగా నిరవధిక సమయంగా మారుస్తామని సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాకు సంఘీభావంగా ఏఐటిసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు రాజారామ్, ఐ ఎన్ టి యు సి, కాంట్రాక్ట్ వర్కర్స్ ఇన్చార్జి గోచికొండ సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ సంఘీభావం తెలియజేశారు. అనంతరం జిఎం గారితో జరిగిన చర్చలు జరిగాయి, ఈ చర్చలలో కన్వీనియన్స్ ఓనర్లు ఆముదాల శ్రీను బొద్దుపల్లి సతీష్ శ్రీనివాస్ పాల్గొన్నారు డిసెంబరు 31 వరకు వారి యొక్క అకౌంట్లో జమ చేస్తామని తెలియజేశారు. సీఎం పిఎఫ్ ఆఫీసుకు ఇల్లందు కాంట్రాక్టు కార్మికులతో పాటు ట్రాన్స్పోర్ట్ కన్వీనియన్స్ కార్మికుల డబ్బులు, వివి స్లిప్స్ ఫైనాన్స్ అధికారి చూపించడం వల్ల ధర్నాను విరమించారు. ఈ సమ్మెలో ఇల్లందు జిఎం ఆఫీస్ సీఎస్పీ వర్క్ షాప్ జెకె ఫైవ్ ఓసి కె ఓ సి, వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి వేముల గురునాథం. డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు భూక్య రాజేష్ రెడ్డె బోయిన గోపి, ఉట్ల రాజేష్, గుమ్మడి శివ ప్రసాద్ వెంకట్, మధు కారంగుల మధు రాజేష్ఖాన్ రాజు కెవిరెడ్డి, పేర్ల రామకృష్ణ,గోపికృష్ణ,పవన్,నరేష్,రమేష్ అస్లాం భాయ్ ఆలీ భాయ్ పాల్గొన్నారు.






## ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన యాసిర్..

ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:



ప్రభుత్వ జూనియర్ కాలేజీలో హెచ్ ఈ సి ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి జిల్లాస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇల్లందు మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ యాసిర్ జనగామలో జరగబోయే అండర్ 19 విభాగంలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయాడని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామలింగేశ్వర రావు సోమవారం విలేకరులకు తెలిపారు. విద్యార్థి ఎంపిక కావడం పట్ల అధ్యాపకులు నీరజ, సిబ్బంది ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## పి ఓ డబ్ల్యు రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ**

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :



2025అక్టోబర్11,12 తేదీలలో నల్గొండ జిల్లా బొట్టుగూడ లో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లెందు సిపిఐ(ఎమ్ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పి ఓ డబ్ల్యు జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పి ఓ డబ్ల్యు గత 50 సంవత్సరాలుగా అనేక సమస్యలపై పోరాడుతుందని అన్నారు.కుటుంబ హింస,బహిరంగ ప్రదేశాలలో,పని స్థలాలలో హింసకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.పాలకుల అండదండలతో బలపడుతున్న పితృస్వామిక భావజాలం తిరిగి వేళ్లానుకుంటున్న సనాతన ధర్మం పేరుతో మత చాందసవాదం కుటుంబాలపై,మహిళలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.పసిపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు,హత్యలు, అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాధించుకున్న ఫోక్స్, పోష్,డివి,490/ఏ వంటి చట్టాలు అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని ఆమె విమర్శించారు.సమానపనికి సమాన వేతనం చెల్లించకుండా మహిళలను చీప్ లేబర్ గా ఉపయోగించుకుంటున్నారని ఆమె అన్నారు.మద్యం అమ్మకపోతే సంక్షేమ పథకాలు అమలు చేయలేమని ప్రభుత్వాలు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నాయని ఆమె ఘాటుగా విమర్శించారు.30 నుండి35 సంవత్సరాల వయసులో అనేకమంది మహిళలు వితంతువులుగా మారడానికి,కుటుంబ కలహాలకు మద్యమే కారణమని సర్వేలు చెబుతున్నాయని గుర్తు చేశారు.అక్టోబర్11,12తేదీలలో జరిగే ఈ క్లాసులలో నల్గొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి గారు ప్రారంభోపన్యాసం చేస్తారని,వివిధ అంశాలపై పి ఓ డబ్ల్యు జాతీయ నాయకులు వి.సంధ్య,జి.ఝాన్సీ,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జి. అనసూయ,అందె మంగ హాజరై బోధిస్తారని అన్నారు.పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి కల్తీ సుభద్ర నాయకులు మోకాళ్ళ సుగుణ, వాంకుడోత్ సరోజిని, సున్నం భూలక్ష్మి, రావర్తి లక్ష్మి, పూణేం మంగ,సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు ఆటో కార్మికుల వినతి

*దమ్మపేట, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):*
ఏఐటియుసి అనుబంధ ఆటో డ్రైవర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ భగవాన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్, సిపిఐ జిల్లా నాయకులు



సుంకిపాక ధర్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులకు మహాలక్ష్మి పథకం గొడ్డలిపెట్టుగా మారిందని వాపోయారు. ప్రభుత్వ చర్యల కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. బాధిత కుటుంబాలను కనీసం పరామర్శించడానికి కూడా రాని ప్రభుత్వ పెద్దలు ఆర్థికంగా నిలదొక్కుకున్న ఆర్టీసీకి అదనంగా రూ.200 కోట్లు వచ్చాయని పండుగ చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. వెంటనే ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బత్తుల సాయి, వెలిశెట్టి ఉమాకాంత్. దొంగ లక్ష్మీనారాయణ, సంకు రమేష్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

### అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన జారె దంపతులు

*దమ్మపేట, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):*
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో అశ్వారావుపేట నియోజకవర్గ



శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో సోమవారం జారె ఆదినారాయణ దంపతులు పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ దసరా ఉత్సవాలను నియోజకవర్గ వాసులు సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

### ధైర్యలక్ష్మి దేవి అవతారంలో వాసవి అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):*
అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సోమవారం దసరా సందర్భంగా జరుపుకునే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రం అశ్వారావుపేటలో వాసవి దేవాలయంలో, రామాలయం గుడి వద్ద, గౌడ బజార్లో, నందమూరి కాలనీలో, భద్రాచలం రోడ్‌లో మండలంలోని నారంవారిగూడెం కాలనీ, గుర్రాలచెరువు సమీపంలో గల దేవాలయం వద్ద మండపాలను ఏర్పాటు చేసి అమ్మవార్లను ప్రతిష్ఠించారు.

**ధైర్య లక్ష్మిగా వాసవి అమ్మవారు:**
స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో 50వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు అమ్మవారు భక్తులకు శ్రీ ధైర్య లక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. వీటితో పాటు గణపతిపూజ, పుణ్యాహ వాచనము. కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం బతుకమ్మ వేడుకలను జరిపారు. మహిళలు, చిన్నారులు, యువతులు పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద ఆడిపాడారు. అనంతరం వాటిని ఊరేగింపుగా తీసుకువెళ్ళి చెరువులో నిమజ్జనం చేశారు.



## ఎఐయుకెఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

### రైతులకు అవసరమైన యూరియా వెంటనే ఇవ్వాలని డిమాండ్

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):*
అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనుకూలమైనటువంటి పరిపాలన కొనసాగిస్తున్నామని మాటలు చెబుతూ మరోపక్క రైతుల కనీస అవసరాలు అయినటువంటి ప్రధానంగా యూరియా ఇతర ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, ధర్మూల శ్రీరాములు, కుంజా అర్జున్, కంగాల భూలక్ష్మి, కారం మల్లేష్, పోతురాజు, సున్నం రామారావు, మారుతి కుర్రయ్య పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ వద్ద రామన్నగూడెం వాసుల దీక్ష

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):*
మండలంలోని రామన్నగూడెం గ్రామ రెవెన్యూలోని సర్వేనెంబర్లు 36,30,39లలో ఉన్న ఆదివాసీల పట్టా భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆత్మగౌరవ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. రామన్నగూడెంలో నెలకొన్న ప్రధానమైన భూ సమస్యను పరిష్కరించి రెవెన్యూ, అటవీ శాఖ మధ్య జాయింట్ సర్వేచేసి ఆదివాసీలకు అప్పగించాలని, కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమము లో ఆదివాసీ నాయకులు మడకం నాగేశ్వరరావు, మడకం స్వరూప, మాడి సీతారాముడు, కోర్స శ్రీను, మడకం కన్నారావు, మడకం ముత్యాలరావు, మొడియం రమాదేవి, నారం రాజకుమారి, కోర్స వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.






## 11వ రోజుకు చేరిన దినసరి కార్మికుల సమ్మె

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):*
ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేసే దినసరి కార్మికులు తమ



సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరుకుంది. సోమవారం స్థానిక రింగ్ రోడ్ సెంటర్లో జరుగుతున్న సమ్మె శిబిరం వద్ద బత్తుల శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, జేఏసీ జిల్లా నాయకులు వైబెట నాగేశ్వరరావు మాట్లాడుతూ దినసరి కార్మికుల అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న వేతనాలను సగానికి తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే పాత పద్ధతిలోని వేతనాలు చెల్లించాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల విధుల బహిష్కరణ

### మూడు నెలలుగా జీతాలు బంద్

### పండుగ పూట పస్తులు ఉండాలని ఆవేదన

### ఖమ్మంజిల్లా వ్యాప్తంగా 17మండలాల్లో నిరసన

### కాంట్రాక్ట్ సంస్థ ఎల్ అండ్ టీ సంస్థదే బాధ్యత అంటున్న ప్రభుత్వం

*కూసుమంచి, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) :*
మిషన్ భగీరథలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు పెండిగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కూసుమంచి మండలంలోని గుర్వాయిగూడెం, పాలేరు ఫిల్టర్ బెడ్లలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. సోమవారం జేఏసీ పిలుపుమేరకు సుమారు 50మంది పంపు ఆపరేటర్లు, హెల్పర్లు, లైన్ మెన్లు, ఫిట్టర్లు, సాంకేతిక విభాగంలో పనిచేసే కార్మికులంతా విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు రాక నానా ఇబ్బందులు పడుతూ విధులు నిర్వర్తిస్తున్నామని, తెలంగాణలో ప్రధాన పండుగలు బతుకమ్మ, దసరా, దీపావళి లాంటి పండుగలు వస్తున్న నేపథ్యంలో తాము పండుగ పూట పస్తులుండే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతనెలలో ఇదే విధంగా నిరసన వ్యక్తం చేయగా ఎస్ఈ శ్రీనివాసరావు వేతనాలు విడుదలకు తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన విరమించామని నేటికీ అది అమలు కాలేదని వాపోయారు. తాము కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నామని, ఎల్ అండ్ టీ సంస్థ బాధ్యులను అడిగితే మాకు బిల్లులు ప్రభుత్వం చెల్లించడంలేదని, తాము వేతనాలు ఇవ్వలేమని చెబుతున్నారని, ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టు సంస్థే వేతనాలు ఇవ్వాలని వారు చెబుతుండడంతో పరిస్థితి మరింత ఆందోళన కరంగా ఉందన్నారు. నిన్న (ఆదివారం) అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి కలెక్టరేట్ లో జరిగిన చర్చలలో ఒకనెల వేతనం మాత్రం ప్రస్తుతం అందిస్తామని తెలపగా కార్మికుల తరపున వెళ్లిన వారు అంగీకరించలేదని తెలిపారు. ఖమ్మంజిల్లా వ్యాప్తంగా 450మంది కార్మికులు వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్నామని, తాము ప్రస్తుతం మూడు నెల జీతం రాకుంటే ఎలా పనిచేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్మికులు విధులు బహిష్కరించారనే సమాచారం తెలుసుకున్న కూసుమంచి తహసీల్దార్ రవికుమార్, ఈఈ వాణిశ్రీ హుటాహుటిన కార్మికుల వద్దకు వెళ్లి ఆరా తీశారు. కార్మికులంతా ముక్తకంఠంతో జీతాల్లేకుండా పనులు చేయలేం అని చెప్పడంతో, వారిని వారించే ప్రయత్నం చేశారు. కార్మికులు ససేమిరా అనడంతో చేసేదేమీ లేక వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ, టీఆర్ఎస్కేవీ, సీఐటీయూ సంఘాల జేఏసీ నాయకులు మధుసూదన్ రెడ్డి, పుల్లారెడ్డి, యాదగిరి, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా సరఫరా చేయాలి రైతులు

.!వైరా రూరల్ సెప్టెంబర్ 22
ప్రభాతవార్త

వైరా మండల పరిధిలో రైతులు రైతు సంఘాలు నిరసన వ్యక్తం చేశారు. వరి కి యూరియా అత్యంత అవసరమైన దశలో యూరియా సరఫరా చేయాలని లేకపోతే వరి పంట దిగుబడులు తగ్గి తగ్గిపోతాయి అని వైరా మండలం లో వరి సాగు విస్తీర్ణం దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం వైరా మండలం గొల్లెన్ పాడ్ గ్రామం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఖాళీ యూరియా సంచులు చేతబట్టి నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో అధిక విస్తీర్ణంలో వరి సాగు చేసిన వైరా మండలం కు యూరియా కేటాయింపులు లో అన్యాయం జరుగుతుందని ఇరవై వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు పది రోజులు కి ఒకసారి 50 లేక 60 టన్నులు యూరియా సరఫరా చేయడం వల్ల రైతులు నెల రోజుల పాటు యూరియా కోసం క్యూ లో పట్టాదారు పాస్ పుస్తకాలు పెట్టిన ఒక్క యూరియా కట్ట అందడం లేదని అన్నారు,మండలం లో వ్యవసాయ అధికారులు



ఎక్కువ యూరియా సరఫరా కేంద్రాలు ఏర్పాటు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉన్నప్పటికీ అవసరమైన యూరియా సకాలంలో సరఫరా కాకపోవడంతో పంట తరణం దాటి పోతుంది అని రైతులు భయాందోళనలకు గురి అవుతున్నారు అని అన్నారు ఖమ్మం జిల్లా లో వైరా,పత్తి పంట సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్న మండలాలను దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు,వైరా మండలం కు వెంటనే యుద్ధప్రాతిపదికన 500 మెట్రిక్ టన్నుల యూరియా అందించాలి అని డిమాండ్ చేశారు.పత్తి,పెసర పంటలు అధిక వర్షాలు మూలంగా దెబ్బతిన్నాయి అని పత్తి దిగుబడి దారుణం గా పడిపోతుంది అని అన్నారు, మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలి అని ఇప్పటికే మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయకపోవడంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులు బహిరంగ మార్కెట్ లో క్వింటా పైసలు నాలుగు వేల రూపాయలు కు అమ్ముకుని నష్టపోతున్నారు అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు,ఖమ్మం జిల్లా లో రబీ సీజన్లో వరి సన్న ధాన్యం బోనస్ 63 కోట్ల రూపాయలు విడుదల చేసి రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని కోరారు , వర్షాలు తో నష్టపోయిన ఉన్న రైతులకు యూరియా అందించడం,బోనస్ 63 కోట్ల రూపాయలు అందజేయడం పై జిల్లా మంత్రులు చొరవ చూపాలని కోరారు.పత్తి కొనుగోలు వ్యవసాయ మార్కెట్ ఆవరణం లో చేయాలని అలాకాకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ జిన్నింగ్ మిల్లులు వద్ద పత్తి కొనుగోలు చేయడం వల్ల మరో గత్యంతరం లేక సిరియల్ లో పడిగాపులు ఉండి జిన్నింగ్ మిల్లులు యాజమాన్యం, సిసిఐ బైయర్ దయ దక్షణ్యం పై ఆధారపడి పత్తి అమ్ముకునే స్థితికి రైతులు నెట్టాబడురు అని వ్యవసాయ మార్కెట్ లలో పత్తి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు అమరనేని వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్,ఆళ్ళ వెంకట్రావు,రాజేంద్ర ప్రసాద్, శ్రీరామనేని ప్రసాద్, వెంపటి సత్యం, నల్లమోతు రాజా బాబు ,ఆళ్ళ జ్యోతి,చంద్ర ఉమా, రేణుక,రంగయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..




## చిన్నారుల ఆలోచన విధానానికి దిక్సూచి ప్రీ స్కూల్స్

కారేపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



ప్రాథమిక స్థాయిలో చిన్నారుల ఆలోచన విధానానికి ఫ్రీ స్కూల్స్ దిక్సూచిగా మారతాయని అంగన్వాడి సూపర్వైజర్ మాలతి కుమారి పోషణ అభియాన్ బీసీ రమేష్ అన్నారు. సింగరేణి మండలంభాగ్యనగర్ తండా సెక్టార్ లో పోషణా మాసం సందర్భంగా సోమవారంసంద్రలగూడెం సూర్య తండ ఒకటి రెండు అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ఎంత అవసరమో ఆ వయసులో వారికి నేర్పినట్లైతే అన్ని రకాలుగా అభివృద్ధి చెంది మెదడు 90 శాతం వరకు ఈ వయసులో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు స్కూలుకు హాజరు కావాలని ప్రీస్కూల్ యొక్క మెటీరియల్ గురించి వాటి యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించినట్లు తెలిపారుపిల్లలకు ఆటపాటల ద్వారా అన్ని రకాల అభివృద్ధులు జరిగి వారి సర్వతో ముఖఖవృద్ధికితోడ్పడుతుంది ప్రీస్కూల్ కురావడం వలన పిల్లలకి స్నేహభావం అందరితో కలిసిమెలిసి ఆడుకోవడం ఆలోచించే విధానం ప్రారంభమవుతుందన్నారు.ఆడ మగ సమానమని లింగ వ్యవస్థ ఉండకూడదని తెలిపారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ ఆడ పిల్లలకు 18 సంవత్సరాల లోపు పెళ్లి చేయకూడదని బాల్య వివాహాలవల్ల జరిగే నష్టాలు గురించి అవగాహన కల్పించారు.ఆటపాటలు బడి !!అంగన్వాడి బడి.అంగన్వాడి చదువు !! సమగ్రాభివృద్ధికి నెలవుతల్లి బిడ్డ క్షేమం అంగన్వాడి ఆశయంఅనే నినాదాలతో విద్యార్థుల సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు . ఈకార్యక్రమంలోఅంగన్వాడి టీచర్ లు ఖిసుశీల కమలా బాయిపధ్మ ఆయాలు ప్రీస్కూల్ పిల్లలు తల్లులుయుక్త వయసు బాలికలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకి బ్యాగులు పంపిణీ

వైరా సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

వైరా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుష్పల రామారావు విద్యార్థులకు బ్యాగులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు కృషి చేసి ఉన్నత విద్యను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.విద్యా అభివృద్ధి కోసం పనిచేస్తున్న చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు..

## అన్యాక్రాంతమోతున్న ప్రభుత్వ భూమి...?
## నిరుపేదలకు పంచివ్వాలని దళితులు కలెక్టర్కు వినతి.

.కొణిజర్ల సెప్టెంబర్ 22
ప్రభాత వార్త :



మండల పరిధిలో పెద్దగోపతి రెవిన్యూలో సర్వే నెంబర్ 12: 28 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. ఇట్టి భూమిని ఆనుకొని ఉన్న కొందరు కలుపుకోవడంతో అన్యాక్రాంతాని గురౌతున్నదని, సంబందిత రెవెన్యూ అధికారులు సర్వే చేసి స్వాధీనం చేసుకొని, నిరుపేదలైన దళితులకు పంచిపెట్టాలని గ్రామానికి చెందిన పలువురు దళితులుతో కలిసి, మండల కాంగ్రెస్ నాయకులు ఊటుకూరు రంజిత్ ,గ్రీవెన్స్ డే కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి వింతి పత్రం అందించినారు. వారి అభ్యర్థన విన్న కలెక్టర్ సానుకూలంగా స్పందించి, పూర్తి స్థాయిలో సర్వే చేయించి అందరికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపినారని తెలిపారు.

## డ్రాగన్ ఫ్రూట్ సాగులో మెలకువలపై రైతు నేస్తం

కామేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

:డ్రాగన్ ఫ్రూట్ సాగులో మెలకువలపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ను కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, పాత లిం గాల, కొమ్మినేపల్లి రైతు వేదికలలో మంగ ళవారం ఉదయం 10 గంటలకు నిర్వహి స్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధి కారి బి.తారా దేవి సోమవారం తెలిపా రు. సాగులో నిర్వహణ పద్ధతులు,ప్రగతి శీల రైతు అనుభవాలు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహించడం జరుగుతుం దన్నారు.రైతుల నుండి శాస్త్రవేత్తలు అభిప్రాయాలను స్వీకరించటం తో పాటు పలు సూచనలు కూడా చేస్తారని తెలిపా రు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన మేకల మల్లి బాబు



కామేపల్లి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ సోమవారం ప్రారం భించారు.అమ్మవారికి సాంప్రదాయబద్ధం గా పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రా రంభించారు.గ్రామంలో మహిళలు ఉ య్యాల పాటలతో మారుమోగాయి.రంగు రంగుల పూలను పేర్చి రాగయుక్తమైన పాటలకు లయబద్ధంగా తాళం వేస్తూ మహిళలు ఆడి పాడారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పం డుగ అంటే అందరికీ ముందుగా గుర్తు వచ్చేది పూలు.ఎందుకంటే బతుకమ్మ కోసం తీరొక్క పూలు తీసుకొచ్చి అందంగా బతుకమ్మను పేరుస్తుంటారు.అయితే బ తుకమ్మ పేర్చే టప్పుడు తప్పనిసరిగా కొన్ని రకాల పూలు మాత్రం ఉంటాయి.అందు లో తంగేడు పువ్వు, గునుగు పువ్వు, సీతమ్మవారి పువ్వు ఈ మూడు లేకుండా చాలా వరకు బతుకమ్మను పేర్చరు.అయి తే వీటిలో గునుగు పువ్వు మాత్రం కంప ల్సరీ ఉంటుంది.ఈ పువ్వుతో బతకమ్మను పేర్చడం వలన బతుకమ్మ అందంగా రావడమే కాకుండా,చూడటానికి కూడా చాలా బాగా కనిపిస్తుంది అని తెలియజే శారు.అమ్మవారికి నైవేద్యంగా పితృ పక్షం మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ మొదటి రోజు వేడుక జరుపుకుంటారు. ఈ రోజున చాలా మంది తమ పెద్దలను, పూర్వీకులను గుర్తు చేసుకుంటూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి, ఆ తర్వాత భో జనం చేసి బతుకమ్మను తయారు చేస్తా రు. ఈ బతుకమ్మ రోజున గౌరీ దేవి కి సమర్పించే నైవేద్యం ప్రత్యేకంగా తయారు చేస్తారు.ఈ నైవేద్యంలో నువ్వులు,బియ్యం పిండి, నూకలు కలిపి, తులసి ఆకులు, వక్కలు వంటివి నైవేద్యంగా గౌరీ దేవి అమ్మవారికి సమర్పిస్తారు.బతుకమ్మ ఆటపాటలు పూర్తయిన తర్వాత ఆ ప్రసా దాన్ని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు. అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు,బానోతు శ్రీను, భూక్య నాగేంద్రబాబు,తురక రవి,డేరం గుల తిరపయ్య,రాయల నాగశంకర్,బా నోత్ అచ్చమ్మ,గొడుగు రమేష్,బి.వీర నాగులు,బానోతు లక్ష్మీ ్మ తదితరులు పాల్గొ న్నారు.

## ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

కారేపల్లి , సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



దసరా సందర్భంగా నిర్వహించి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం మండల వ్యాప్తంగా ప్రారంభమైయ్యాయి. శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో శివాలయం భక్తమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో విగ్రహ దాతలు తోకల లింగయ్య సుభద్ర దంపతులు పీటల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని ఉసిరికాలపల్లి కోట మైసమ్మ ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. దసరా పురస్కరించుకొని జాతరతో పాటు తొమ్మిది రోజులు జరిగే ఉత్సవాలకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి వేణుగోపాలచార్యులు ఏర్పాట్లను చేశారు. కారేపల్లి క్రాస్ రోడ్ లో గ్రామస్తులు ఎర్రమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కామేపల్లి లో వైభవంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు

కామేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లిలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభ మయ్యాయి.స్థానిక గురు మందిరంలో, ఎంపీ సెంటర్,రామకృష్ణాపురం లోని సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసి మండపాలలో దేవి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు.మొదటి రోజు బా లాత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమం లో భవాని మాలాధారులు,భక్తులు,ఉత్స వ కమిటీ సభ్యులు,గ్రామస్తులు విశేషం గా పాల్గొన్నారు.

## ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, కాలేజీ యూనిఫామ్స్ పంపిణీ

పెనుబల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:



ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్స్ సుమారు 200 మందికి సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ నోట్ బుక్స్, కాలేజీ యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉంటూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తూనే మా కుటుంబం ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజాసేవ కార్యక్రమాలు ఆశ స్వచ్ఛంద సంస్థ తరఫున మా ప్రాణం ఉన్నంతవరకు కొనసాగిస్తూనే ఉంటామన్నారు. ఈ మధ్యకాలంలో సత్తుపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలకు సుమారు 250 మందికి సైకిళ్ళు అందించడం 1500 మంది ప్రభుత్వ కార్య స్టూడెంట్ లకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందించడం సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులకు ప్రైవేటు ప్రభుత్వ కళాశాల స్టూడెంట్స్ సుమారు 30 వేల మందికి మోటివేషన్ క్లాసులు ఇప్పించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా పెనుబల్లి సీఐ కళాశాల విద్యార్థులకు మంచి చక్కని సందేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి సీఐ ముత్తులింగం, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, పెద్దపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు ప్రాఫిట్ బోనస్...

- సింగరేణి చరిత్రలో మరో ఘట్టం...
- కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట
- ఐఎన్‌టియుసి కృషి ఫలితమే: ఎండి రజాక్

సత్తుపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారంగా ఉన్న సింగరేణి సంస్థ 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం, లాభాలను ప్రకటించింది. మొత్తం రూ 2 360, కోట్ల రూపాయల లాభాల్లో 34!! కార్మికులకు కేటాయించడం జరిగింది, సింగరేణిలో పర్మనెంట్ ఉద్యోగస్తులకు రూ 802.4 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఒక్కొక్క కార్మికునికి సగటున్న లక్ష 95 వేల రూపాయలు అంద నున్నాయి. కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేకంగా రూ 5500 చొప్పునఇవ్వనున్నారు. పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు కలిపి సింగరేణి మొత్తం 819 కోట్ల రూపాయలు చెల్లించనుంది. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో 34 శాతం పంపిణీ చేయడం అనేది సింగరేణి చరిత్రలో ఇదో మరువలేని ఘట్టం అని ఇంతటి లాభాలు సంపాదించుకున్న సింగరేణి ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులకు యూనియన్ నాయకులకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం హైదరాబాద్ సెక్రటేరియట్ లో సింగరేణి సంస్థ లాభాల వాటాల్లో సింగరేణి కార్మికులకు 34!! శాతం లాభాల వాటా పంపిణీకార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఐఎన్టీయూసీ కృషి ఫలితమే...ఇది మరోసారి ఐఎన్టియుసి నాయకుల కృషి ఫలితంగా కార్మికులకు ఆనందం నింపే లాభాల ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, సింగరేణి సంస్థ సీ !! ఎం.డి, ఎన్ బలరాం నాయక్, డైరెక్టర్స్ సింగరేణి ఉద్యోగులందరికీ, డివిఆర్ కార్మికులందరికీ కొత్తగూడెం ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐఎన్టీయూసీ నాయకులు అభినందనలు తెలిపారు.

## మాడిశెట్టి సీతమ్మకి నివాళులు అర్పించిన మానవతారాయ్

కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



కల్లూరు మండలం పుల్లయ్య బంజర గ్రామంలో పెద్దలు మాడిశెట్టి సీతమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు.సోమవారం టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ సీతమ్మ గృహంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీతమ్మ చేతి వంట తిన్న జ్ఞాపకాలను వారి కుమారులైన మామిడిశెట్టి రామారావు, శ్రీనివాసరావు లతో నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పెద్దబోయిన రామనరసింహారావు, కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల క్రిష్ణయ్య, జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర నగర్ లో దేవీ నవరాత్రి ఉత్సవాలు

కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర నగర్ లో దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మేళ తాళాలతో పంచలోహ బాల త్రిపుర దేవి విగ్రహము అమ్మవారికి గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో వస్త్రములు ఆభరణములు పసుపు కుంకుమతో సహ ఊరేగింపు నిర్వహించి మండపంలో అమ్మవారిని అలంకరించి శరన్న నవరాత్రులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పోలోజు కళావతి, తూముల వెంకట ధనలక్ష్మి గృ, చింతాజు పుష్పావతి, పూసాల విజయలక్ష్మి గృ, కంభంపాటి విజయలక్ష్మి గృ పోలోజు శ్రీదేవి, సుంకర సరోజిని, రామడుగు సంధ్యారాణి, కాపర్తి ఉషారాణి, సంగోజు యశోద, పోలోజు భ్రమరంభ, పోలోజు సరస్వతి, రామడుగు పుష్పావతి, రామడుగు భవాని, ముచ్చర్ల వెంకటలక్ష్మి గృ, పథకముడి పద్మ, సత్తెనపల్లి కమలమ్మ, నర్సింగోజు హర్షిత, ముచ్చర్ల రోజా రమణి, వెనిగల్ల అపర్ణ పూసాల అపర్ణ, వినుకొండ కవిత, విర బోయిన జ్యోతి, వెల్లంకి కుసుమ, పోతుగంటి సంధ్య పాల్గొన్నారు. వేద పండితులు నర్సింగోజు శివనాథ చార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమము నిర్వహించటం

## కల్లూరు ఆసుపత్రిని తనిఖీ చేసిన కేంద్ర బృందం

కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

కల్లూరు తెలంగాణప్రాంతీయ వైద్య విధాన పరిషత్ వైద్యశాలను సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి సోమవారం ఉదయం కేంద్ర బృందం సభ్యులైన సందేశ్, అభిషేక్, లతోపాటు హరికృష్ణ లు ఆసుపత్రిలోని మౌలిక వసతులు, మందులు, వివరాలు వైద్య సౌకర్యాలు, సిబ్బంది, 50 పడకల వివరాలు ప్రజలకు అందుతున్న వైద్య వివరాలను తోపాటు రికార్డులను పరిశీలించారు. భారతీయ ప్రజా వైద్య నాణ్యతాధికారులు ఆసుపత్రి ఆవరణలో క్షుణంగా పరిసరాలను ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు పూర్తిస్థాయిలో పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రమేష్, అశోక్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## నూతన తహశీల్దార్‌గా శ్రీనివాస్ యాదవ్

పెనుబల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 23:



పెనుబల్లి మండల నూతన తహశీల్దార్ గా శ్రీనివాస్ యాదవ్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. గత తహశీల్దార్ నారాయణమూర్తి బదిలీ అవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం నుండి బదిలీపై పెనుబల్లి మండల తహశీల్దార్ గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పెనుబల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన వియం బంజర్ జంగాల కాలనిలో విషాదం నెలకొంది. కొండపల్లి సుబ్బారావు (35) అనే యువకుడు ఉరివేసుకుని మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మృతుడు కుల వృత్తి వనమూలికలు అమ్ముకునేందుకు దేశాటనకు వెళ్లి ఆదివారమే తిరిగి వచ్చాడని, అంతలోనే రేకులతో నిర్మించిన ఇంటిలో ఇనప రాడ్డుకి చీరతో ఉరి వేసుకొని మృతి చెంది ఉన్నాడని తెలిపారు. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు గల కారణంగా స్థానికులు అనుమానిస్తున్నారు. కుమార్తె చూసి తెలపడంతో స్థానికులు వియ్యం బంజర పోలీసులకు సమాచారం అందించారు. సీఐ ముత్తిలింగం ఘటనస్థలికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి విచారణ చేపట్టారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## బాలాత్రిపుర సుందరి దేవి అలంకారంలో నీలాద్రిలోని అమ్మవారు..

పెనుబల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :



మండల పరిధిలోని శ్రీ నీలాద్రీశ్వర స్వామి దేవస్థానం నందు గల అమ్మవారికి దేవి శరన్నవరాత్రులు ప్రారంభం లో భాగంగా ఈరోజు స్వర్ణకావచాలంకృత బాల త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారికి పంచామృతములతో అభిషేకం, అలంకరణ మరియు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకము లు నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి ఎన్.రజిని కుమారి, ఆలయ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లను అరెస్ట్

పెనుబల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : పెనుబల్లి మండలం, పాత కారాయి గూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రాగా ఎస్ఐ తన సిబ్బందితో పేకాట స్థావరం మీద దాడి చేశారు.ఈ దాడిలో కొంతమంది వ్యక్తులు పరారవగా,ఇద్దరు వ్యక్తులు దొరకగా ఇద్దరి వద్ద నుండి 2500/ మరియు అక్కడ ఉన్న 04 మోటారు సైకిల్ లను 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరు పెద్దలను పిలిచి వారి సమక్షంలో పంచనామయుక్తంగా స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ సత్యనారాయణ తెలిపారు.

## 25వ తేదీ నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):
ఈనెల 25వ తేదీ నుండి అక్టోబర్ 3 తేదీ వరకు నేలకొండపల్లి లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నందు శ్రీస్వామి వారి అధ్యయన, బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆ దేవాలయ పాలక మండలి కమిటీ చైర్మన్ కనమర్లపూడి రమేష్ , దేవాదాయ ధర్మాదాయ శాఖ



కార్యనిర్వహణాధికారి కాముని శ్రీకాంత్ సోమవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ నెల 29వ తేదీ రాత్రి ఏడు గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం జరుపనున్నట్లు వారు చెప్పారు. అలాగే, అక్టోబర్ 2వ తేదీ సాయంత్రం 4 గంటలకు దసరా సేవ, పారువేట, శమీ పూజ వేడుకలలో శ్రీస్వామి వారు పాల్గొంటారని వారు చెప్పారు. అలాగే, ఈనెల 25వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు శ్రీ వేంకటేశ్వ రస్వామి దేవాలయం నందు ప్రాతకాలార్చన, ప్రభోధిక, బాలభోగము, పరమ పదోత్సవం, విష్ణుసహస్ర పారాయణం, విశ్వక్సేన, ఆరాధన, పుణ్య వాచనం, రక్షాబంధనం, దీక్షా వస్త్రధారణ, అంకురా రోహణ, మత్స్యం గ్రహణం, దేవతా ఆహ్వానం, ఆరగింపు, హారతి, గరుడ సేవ, హనుమత్ సేవ, దోపుసేవ, తీర్థ ప్రసాద వినియోగాలు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అర్చకులు టి.మధుసూదనాచార్యులు పాల్గొన్నారు.

## గ్లోబల్ స్కూల్, జేవీఆర్ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

**ఉట్టి పడిన సంస్కృతీ, సంప్రదాయాలుప్రత్యేక ఆకర్షణగా పది అడుగుల బతుక**

**ప్రారంభించిన ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశా అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి,**

**కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతీమణి పూజ,**

**ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ**

కూసుమంచి, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త) :
మండలకేంద్రంలో గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురం అంబరాన్ని తాకింది. ఈ సందర్భంగా కూసుమంచి బస్టాండ్ సెంటర్ లో రంగుల రంగుల పూల హంగులై బతుకమ్మ నాట్యమాడింది. తీరొక్క పువ్వులతో కలబోత కనువిందు చేసింది. సోమవారం గ్లోబల్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలు గ్లోబల్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ అధ్యక్షతన అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి, కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతీమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ హాజరై ప్రారంభించారు. మండల అధికారుల సతీమణులు బతుకమ్మకు పూజలు చేసి ఆడి, పాడారు. విద్యార్థుల సాంప్రదాయ వస్త్రధారణ అలరించింది. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం.. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం కోసం గ్లోబల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా.. ప్రకృతిని ఆరాధించే ఏకైక జాతి తెలంగాణ వాసులే అన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటపాటలతో కోలాటాలు, నృత్యాలు చేసి హోరెత్తించారు. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు. ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడి సందడి చేసి అనంతరం గంగాదేవి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామచారి, కూసుమంచి ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాడెంట్ , సెక్రటరీ పారుపల్లి రమేష్, అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్, ఇన్ చార్జిలు జహ్నవి, పాపారావు, శేఖర్ రెడ్డి, నాజియా విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నాయకులు.

**కోతి కరిచిన బాధితులకు అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేత.**

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22(ప్రభాత వార్త)
తిరుమలయపాలెం మండల పరిధిలోని రాజారం గ్రామంలో ఇటీవల కోతుల దాడిలో గాయపడిన బాధితులకు బిఆర్ఎస్ నాయకులు మానవత్వం



చాటుకున్నారు. చేకూరి జానమ్మ, నాగమ్మలకు ఆ గ్రామం బిఆర్ఎస్ నాయకులు పార్టీ తరుపున రూ.10,000/వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఒక్కరికి రూ.5000/ చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బాధితులకు గ్రామ బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.కోతుల, కుక్కల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలి: గ్రామస్తుల డిమాండ్.రాజారం గ్రామంలో కోతులు,కుక్కలు గుంపుగా తిరుగుతూ చిన్నపిల్లలు, వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఇళ్లలోకి చొరబడి ఇంట్లో వున్నా ధాన్యాన్ని, వస్తువులను చిందరా వందర చేస్తూ గ్రామ ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని. కావున అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఫలించిన మాజీ ఎమ్మెల్యే కందాళ కృషి

**కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామ ప్రజలు**

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22 (ప్రభాత వార్త)
ఎట్టకేలకు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కృషి ఫలించింది. ఎన్నో ఏళ్లుగా బిక్కు బిక్కు మంటూ జీవనం కొనసాగిస్తున్న దళితుల కుటుంబాల సమస్యలను మాజీ ఎమ్మెల్యే పరిష్కరించడంతో గ్రామ ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం. బచ్చోడు గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం, నివాస గృహాలపై 11 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. గాలి,



వర్షాలు వచ్చినప్పుడు ఆ లైన్ స్థానిక నివాసులకు ప్రమాదకరంగా మారడంతో వారు ఆందోళన చెంది, సుమారు మూడు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ పార్టీ అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి తెలియజేయడంతో వారు విద్యుత్ అధికారులతో మాట్లాడి దానికి అవుతున్న ఖర్చును అంచనా వేయించి



రూ.3.5 లక్షలు సొంత ఖర్చులతో డిపాజిట్ చేశారని, ఆ విద్యుత్ లైన్ ను తొలగించేందుకు సోమవారం విద్యుత్ అధికారులు కూసుమంచి ఏడి కోక్య నాయక్, స్థానిక లైన్మెన్ భాస్కర్ మరికొందరు విద్యుత్ అధికారులతో కలిసి గ్రామంలో పనులు ప్రారంభించారని తెలిపారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి మరియు విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపేరన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులతో స్థానికులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంగిరేకుల రమణరావు, గొర్రెపాటి సాలయ్య, గొర్రెపాటి నరసయ్య పాల్గొన్నారు.




## విధులు బహిష్కరించిన మిషన్ భగీర కార్మికులు.

**మూడు నెలలుగా జీతాలు రావట్లేదని ఆందోళన.**

**.పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయకపోతే**

**రాష్ట్రస్థాయిలో ఆందోళన చేపడుతామని హెచ్చరికలు...**

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22 (ప్రభాత వార్త)
తిరుమలాయపాలెం మండలంలోని మిషన్ భగీరథ కార్మికులు సోమవారం ఆందోళన చేపట్టారు.ప్రతిరోజు కష్టపడి పనిచేస్తున్నా మూడు నెలలుగా జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో చిన్న పిల్లలున్నారని, వారి పాఠశాల ఫీజులు చెల్లించలేక పోతున్నామని,




అంతేకాకుండా ఇంటి అద్దెదారుల ఒత్తిడి భరించలేక నిత్యావసర సరుకులు కూడా కొనే స్థితి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు శుద్ధమైన తాగునీరు సరఫరా అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తరచూ చెప్పుకుంటున్నా, దాన్ని నడిపిస్తున్న కార్మికులకు మాత్రం వేతనాల కొరకు ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం పట్ల కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నేతల దామల్ల భరత్, పల్లె ఉపేందర్, మాట్లాడుతూ, ప్రాజెక్ట్ లో కష్టపడుతున్న కార్మికుల వేతనాలు లేక జీవనోపాధి కోసం రోడ్లపైకి రావడం దారుణమని, తక్షణమే వేతనాలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్.కె సైదుమీరు, మల్లికార్జున్, రవి, అన్వేష్, వెంకన్న, శ్రీను, నాగేశ్వరరావు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకదుర్గమాత విగ్రహం వద్ద పూజలు చేసున్న భక్తులు

**మండపాలలో కొలువైన దుర్గామాత విగ్రహాలు**

**తొలిరోజు అంగరంగం వైభవంగా ప్రత్యేక పూజలు**

నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):
దేవీ నవరాత్రుల ఉత్సవాలనుపురస్కరించుకొని తొలి రోజైన సోమవారం నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీ కనకదుర్గమాత అమ్మవారి విగ్రహాలను భక్తులు ఏర్పాటు చేసుకున్న మండపాలలో కొలువుదీరాయి. తొలి రోజు భక్తులు అంగరంగ వైభవంగా పూజలు ప్రారంభమైనాయి. ప్రతీ గ్రామంలో దాదాపు రెండు నుంచి ఐదారు విగ్రహాల వరకు మండపాలలో కొలువైయ్యాయి. విగ్రహాలను ఊరేగింపు తో ఆటా, పాటలతో సందడితో మండపాలకు చేర్చారు. తొలి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శన మిచ్చా రు.అప్పలనరసింహాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో భక్తులు తోట వీరభద్రయ్య, శీలం సూర్యప్రకాష్ రావు, వెంకటనర్సయ్య, కోటేశ్వరరావు, పెద్ద వెంకటనర్సయ్య, బి.రాంబాబు, బొమ్మకంటి ఏడుకొండలు, పర్వత రాంబాబు, చింతకాయల బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ప్రభాతవార్త సెప్టెంబర్ 22:** జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పట్టణం, మండల కేంద్రం, గ్రామాల్లో సద్దుల బతుకమ్మ కార్యక్రమాల కోసం తగిన ప్రదేశాలను గుర్తించి, ముందుగానే లైటింగ్, సౌండ్ సిస్టమ్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.



మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనేందున భద్రతా చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నదులు, చెరువులు, వాగులు, జలాశయాల వద్ద జరిగే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఇరిగేషన్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పోలీస్ శాఖ సమగ్రమైన బందోబస్తు, చర్యలు చేపట్టాలని, రెస్క్యూ టీంలను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది, అంబులెన్స్, అత్యవసర ఔషధాలను వేడుకల ప్రాంగణాల్లో సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ ప్రత్యేక గుర్తింపు పొందిందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు,

ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలలో కూడా బతుకమ్మ వేడుకలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. శుభ్రత, భద్రత, సాంప్రదాయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి జిల్లా మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.



# నేటి నుంచి భద్రాద్రి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

### అష్టలక్ష్మి అలంకారంలో దర్శనమివ్వనున్న లక్ష్మి తాయారు అమ్మవారు

### నేడు ఆదిలక్ష్మి అలంకారంలో అమ్మవారి దర్శనం

### 108 భక్తులతో శ్రీరామాయణ పారాయణం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైష్ణవ సాంప్రదాయ ప్రకారం ఈ నెల 23వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. దేవస్థానం ఆవరణంలోని శ్రీ లక్ష్మీ ్మ తాయారు అమ్మవారు అష్టలక్ష్మి ్మ అలంకారాల్లో భక్తజనులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ తరుణంలో నేడు ఆదిలక్ష్మి ్మ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి దీవించనున్నారు. అదేవిధంగా 24వ తేదీన సంతాన లక్ష ్మలంకారంలో, 25వ తేదీన గజలక్ష్మి ్మ అలంకారంలో, 26వ తేదీన ధనలక్ష్మి ్మ అలంకారంలో, 27వ తేదీన ధాన్యలక్ష్మి ్మ అలంకారంలో, 28వ తేదీన విజయలక్ష్మి ్మ అలంకారంలో, 29వ తేదీన ఐశ్వర్య లక్ష్మి ్మ అలంకారంలో, 30వ తేదీన వీరలక్ష్మి ్మ అలంకారంలో, అక్టోబర్ 1వ తేదీన మహాలక్ష్మి ్మ అలంకారంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. అదేవిధంగా శరన్నవరాత్రి రోజుల్లో దేవస్థానం ఆవరణంలోని చిత్రకూట మండపంలో 108 భక్తులచే సామూహిక శ్రీరామ మహాపారాయన మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. రెండో తేదీ విజయదశమి సందర్భంగా భక్త శ్రీరామదాసు చే నిర్మితమైన దసరా మండపం నందు శ్రీరామ మహా పట్టాభిషేకం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానుంది. అదేవిధంగా విజయోత్సవము (శమీ పూజ) శ్రీరామ లీలా మహోత్సవంలో భాగంగా రావణాసుర వధ వంటి కార్యక్రమాలు జరగనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయినట్లు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కే దామోదర్ రావు వెల్లడించారు.



# ప్రణాళికబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధి : మంత్రి తుమ్మల

**మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణకు సూచనలు**

**ఖాళీ స్థలాల పరిశుభ్రత బాధ్యత యజమానులదే**

**ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం అభివృద్ధి లక్ష్యం**

**పెట్ పార్క్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

**ఖమ్మం, కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్22:** ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం సాయం త్రం నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 12వ డివిజన్‌లో పర్యటించిన ఆయన, 49.80 లక్షల రూపాయలతో నిర్మించనున్న పెట్ పార్క్‌కు, 89 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు విస్తరణ, కల్వర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణకు మార్కింగ్ చేసి, ప్రజలు ఒప్పుకుంటే వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాల పరిశుభ్రత యజమానులే చూసుకోవాలని, శుభ్రత పాటించని యాజమాన్యాలపై కార్పొరేషన్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. రాజకీయ అవసరాల కోసం పాలన జరగరాదని, భూ ఆక్రమణలను మొదటి దశలోనే అరికట్టాలని సూచించారు. నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీగా మార్చేందుకు రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నామని, చెరువు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ పనులు ప్రజల సహకారంతో జరుగుతున్నాయని తెలిపారు. మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ నగరంలో 250 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, 39 కోట్లతో ఖిల్లాకు రోప్‌వే, 155 కోట్ల తో మార్కెట్ యార్డు వంటి పలు అభివృద్ధి పను లు కొనసాగుతున్నాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నగరం లోని అన్ని డివిజన్లలో రోడ్లు, డ్రైన్లు, గ్రీనరీ పనులకు ప్రత్యేక కార్యాచరణ అమలులో ఉంద ని, ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ హన్మంత రావు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల భూసేకరణపై సీఎం రేవంత్ దృష్టి




### ప్రాధాన్యత క్రమంలో భూసేకరణ పూర్తి చేయాలి : సీఎం

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

### ఎన్.హెచ్. 163జి లో 130 హెక్టార్ల భూసేకరణ పెండింగ్

### ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి భరోసా

### రైతులతో నేరుగా చర్చించాలని సూచన

**ప్రభాతవార్త ఖమ్మం, సెప్టెంబర్ 22:** జాతీయ రహదారుల భూసేకరణను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర సీఎస్ కె. రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్లతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కేంద్రం మంజూరు చేసిన జాతీయ రహదారులకు మొదటి ప్రాధాన్యతగా భూసేకరణ జరగాలని అన్నారు. అధికారులు రైతులతో నేరుగా మాట్లాడి, వారికి తగిన పరిహారం అందుతుందనే నమ్మకం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ఎన్.హెచ్. 163జి పరిధిలో పెండింగ్‌లో ఉన్న 130 హెక్టార్ల భూబదలాయింపును త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 12 కిలోమీటర్ల రహదారి కోసం 42 హెక్టార్ల భూమి సేకరణ జరగాల్సి ఉందని తెలిపారు. ఐదు రెవెన్యూ గ్రామాల పరిధిలో ఈ భూములు ఉన్నాయని, వీటిలో మూడింటి రైతులకు ఇప్పటికే పరిహారం చెల్లించామని, మిగిలిన మల్లెమడుగు, రేగులచలక గ్రామాలకు అక్టోబర్ 15 నాటికి భూబదలాయింపు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, నేషనల్ హైవే ఈఈ యుగేందర్, భూసేకరణ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా బాధ్యతలు స్వీకరించిన రామానుజం

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**



ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బి.రామానుజం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన అదనపు ఎస్పీల బదిలీల్లో భాగంగా ఆయనకు ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా పోస్టింగ్ లభించగా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. 1991 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన రామానుజం జిల్లాలో వివిధ హోదాల్లో పని చేశారు.